ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 11 మే 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 51 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## సీఎం రేవంత్ రెడ్డికి ఈసీ నోటీసులు

కేసీఆర్ పై వ్యక్తిగత దూషణలు



● 2లో

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

# రిజర్వేషన్లు ఖతం

### ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**హైదరాబాద్, మే 10 (అక్షరం న్యూస్) :**
సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆపార్టీ ఎస్సీఎస్టీబీసీల రిజర్వేషన్లను దొంగిలించి వాటిని మొత్తానికి మొత్తంగా ముస్లింలకు ఇస్తుంది. ప్రధానంగా బీసీల రిజర్వేషన్లను రద్దు చేసి ముస్లింలకు ఇస్తుంది. మత ప్రాతిపదికన ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీసీలకు జరిగిన నష్టం మనం అందరం చూశాం. బీసీలకు హక్కుగా రావాల్సిన కార్పోరేటర్ల సీట్లు మెజారిటీ ముస్లింలకే దక్కాయి.ఇప్పుడు తెలంగాణ, జీహెచ్ఎంసీ తరహా మోడల్‌నే కాంగ్రెస్ దేశ వ్యాప్తంగా అమలు చేయాలని చూస్తోంది. అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని, అందులో ఒక ఆర్ తెలంగాణకు చెందిన వ్యక్తి అయితే మరో ఆర్ ఢిల్లికి చెందిన వ్యక్తి అని, వీరిద్దరు కలిసి హైదరాబాద్‌ను , తెలంగాణను కాంగ్రెస్‌కు ఏటీఎంగా మార్చారని విమర్శించారు.హైదరాబాద్‌కు వచ్చేసరికి ఆర్ఆర్‌కు తోడు మరో రజాకార్ ఆర్ కూడా ఉందన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్ విషయంలో తాను ఎవరి పేరు చెప్పకున్నా%ఔ% సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారంటే ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోంది ఎవరో తెలుసుకోవచ్చన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రజల సమస్యలు పట్టవని, ప్రజల ఆరోగ్యం, విద్య, పేదల ఇబ్బందులు పట్టవన్నారు.ఓటు బ్యాంకు రాజకీయ ప్రయోజనాల కోసం హైదరాబాద్‌ను కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎంఐఎంకు రాసిచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఎంఐఎం గెలుపు కోసం



మిగతా 2లో..

### మెట్రో విస్తరణ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే

# సాధ్యం

### సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మే 10 (అక్షరం న్యూస్) :**
కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌లో కోత్తరూట్లలో మెట్రో రైలు విస్తరణ పనులు శరవేగంగా ముందుకు వెళ్లుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌కు మెట్రోరైలు తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

మిగతా 2లో..

# పేదల విరోధి బీజేపీ

**గోదావరి నీళ్లను ఎత్తుకపోతానని మోదీ అంటున్నడు**
**ఇక్కడున్న కాంగ్రెస్ సర్కారోళ్లు నోరు మెదుపుతలేదు**
**ఆటో కార్మికులు అన్నమో రామచంద్రా అంటున్నరు**
**నేతన్నల కోసం మాట్లాడినందుకే నా గొంతుపై నిషేధం**
**జిల్లాలను తీసేస్తే ఊరుకుందామా? కొట్లాడుదామా?**
**సిరిసిల్ల, సిద్దిపేట రోడ్‌షోల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్**

**రాజన్న సిరిసిల్ల, మే 10 (అక్షరం న్యూస్) :**
'బీజేపీకి పేదలంటే పట్టదు. వారి ఎజెండాలో పేదలు, కార్మికులు, రైతులు, ఆటోకార్మికులు వంటి వారు ఉండరు. అంబానీ, అదానీలకు, శ్రీమంతులకు రూ.లక్షల కోట్ల కార్పొరేట్ ట్యాక్స్ రద్దు చేస్తారు తప్ప.. పేదవారికి ఏమీ చేయరు. పదేండ్లుగా అది నిరూపితమవుతూనే ఉన్నది' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రం, సిద్దిపేట పాతబస్టాండ్ చౌరస్తాలో నిర్వహించిన బస్సుయాత్రకు తరలివచ్చిన అశేష జనవాహినిని

మిగతా 2లో..



# 12 మంది మావోయిస్టుల కాల్చివేత



బస్తర్: ఛత్తీస్‌గఢ్ లోని బిజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు, భద్రతా సిబ్బందికి మధ్య జరిపిన హెూరాహెూరీ కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు. యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లో భాగంగా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా గ్రామం సమీపంలో ఈ ఎన్‌కౌంటర్ చేటుచేసుకుంది. ఘటనా స్థలి నుంచి బ్యారెల్ గ్రెనేడ్ లాంచర్ (బీజీఎల్) సహా 12 ఆయుధాలు, 12 బోర్ రైఫిల్స్ స్వాధీనం చేసుకున్నారు. మృతదేహాలను ఇంకా గుర్తించాల్సి ఉందని అధికారులు తెలిపారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని సౌత్ బస్తర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కమలోచన్ కస్యప్ తెలిపారు. ఉదయం 9 గంటలకు కాల్పులు మొదలై సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగినట్టు చెప్పారు. కాగా, గత ఏప్రిల్ 16న కాంకెర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 29 మంది నక్సలైట్లను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. ఈ ఏడాది బస్తర్ ప్రాంతంలో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 103 మందికి పైగా మావోయిస్టులు హతమయ్యారు.

### ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుపై

# అరెస్ట్ వారెంట్ జారీ



● 2లో

### రేపటి నుంచి హైదరాబాద్

# సిటీలో ఆంక్షలు

### మూడు రోజుల పాటు మద్యం షాపులు బంద్

లోక్‌సభ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో పోలీసులు హైదరాబాద్? సిటీలో ఆంక్షలను విధించారు. ఈ ఆంక్షలు శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 14వ తేదీ ఉదయం 6 గంటల వరకు అమల్లో ఉంటాయని హైదరాబాద్, రాచకొండ, సిటీ పోలీస్ కమిషనర్లు ఉత్తర్వులు జారీ చేశారు.

మిగతా 2లో..



### కేజ్రీవాల్ జైలు నుంచి

# విడుదల...



● 2లో

### కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

# రిజర్వేషన్లు ఖతం

బలమైన అభ్యర్థులను కూడా నిలబెట్టలేదని విమర్శించారు. ఈ మేరకు సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్‌స్టేడియంలో బీజేపీ నిర్వహించిన జనసభలో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది

తెలంగాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని ప్రకటించారు. తెలంగాణకు మొదటి ఆలిండియా మెడికల్ ఇనిస్ట్యూట్‌ను , 4 వందే భారత్ రైళ్లను, ట్రైబల్ యూనివర్సిటీని, మూతపడిన ఫర్టిలైజర్ కర్మాగారాన్ని తెరిపించింది, పసుపు బోర్డు ఏర్పాటు%ొ% ఇవన్నీ చేసింది బీజేపీ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఏవియేషన్ హబ్‌గా మార్చడంతోపాటు రక్షణ రంగం మొదలు బయో టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏఐ వరకు తెలంగాణను గ్లోబల్ పవర్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు.

కాంగ్రెస్ సామాన్యుల వ్యతిరేక పార్టీ అని, ఆ పార్టీ సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలో పేద, సామాన్యుల సంక్షేమం కోసం ఉద్దేశించిన ఒక్క హామీ కూడా లేదని విమర్శించారు. ఓటు బ్యాంకు , అవినీతికి ఊతమిచ్చే హామీలు మాత్రమే కాంగ్రెస్ సార్వత్రిక ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్నాయని విమర్శించారు. ప్రజలు కష్టపడి సంపాదించిన ఆస్థిపై వారి వారసులకు హక్కు లేకుండా చేయాలన్నది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. కాంగ్రెస్ నరనరాన రేసిజమ్ ఉందని, దక్షిణాది ప్రజలను ఆఫ్రికన్లతో పోలుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశాన్ని ముక్కలు చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతోందని స్పష్టం చేశారు.

దేశాన్ని లూటీ చేయడమే కాంగ్రెస్ ట్రాక్ రికార్డు

గడిచిన పదేళ్లలో దేశాన్ని ప్రపంచంలోనే అయిదవ ఆర్థికశక్తిగా , డిజిటల్ దేశంగా అభివృద్ధి చేయడంతోపాటు పేదల అభివృద్ధి, సంక్షేమానికి అండగా నిలబడడం, అంతరిక్షంలోనూ స్పేస్‌పవర్‌గా దేశాన్ని నిలపడం మోదీ ట్రాక్ రికార్డు అయితే%ొ% దేశాన్ని లూటీ చేయడం, కుటుంబ పాలనకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం, ఓటు బ్యాంకు, సంతుష్టీకరణ రాజకీయాలు చేయడం, ఉగ్రవాదులకు అండగా నిలబడడం, దేశాన్ని ముక్కలు, ముక్కలుగా చేయాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్లడం కాంగ్రెస్ పార్టీ ట్రాక్ రికార్డు అని చెప్పారు.

ఈ నేపథ్యంలో ఓటర్లు, మరీముఖ్యంగా తొలిసారిగా ఓటు వేసే కొత్త ఓటర్లు ఆలోచించి కచ్చితంగా బీజేపీకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కొత్త ఓటర్లు పదేళ్ల క్రితం 10 ఏండ్లు ఉండి ఉంటారని, వారికి ఏం జరిగిందో కూడా తెలియదని, గతంలో దిల్ సుఖ్ నగర్ లో బాంబ్ బ్లాస్ట్ జరిగిందనే విషయం వారుతెలుసుకోవాలన్నారు. దాదాపు పన్నెండేళ్ల క్రితం యూపీఏ పాలనా సమయంలో దిల్‌సుఖ్‌నగర్‌లో వరుస బాంబు పేలుళ్లు జరిగాయని, మళ్లి కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి వస్తే అదే తరహా పేలుళ్లు పునరావృతమవుతాయని హెచ్చరించారు.

కుటుంబంతో కలిసి రెస్టారింట్‌కు వెళ్లినవాళ్లు, థియేటర్‌కు వెళ్లినవాళ్లు పేలుళ్లలో చనిపోయారని ప్రతీ రోజూ యూపీఏ హయాంలో వార్తలు వస్తుండేవని, గడిచిన పదేళ్లుగా అలాంటి వార్తలు వినిపిస్తున్నాయా..? అని ప్రశ్నించారు. దేశంలో ఉగ్రవాదుల ఆగడాలను కట్టడి చేసింది ప్రజలు తమ ఆశీర్వాదంతో ఢిల్లిలో మోదీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రభుత్వమని గుర్తు చేశారు. మరోసారి బీజేపీకి ఓటు ద్వారా ఉగ్రవాదులను కట్టడి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే ఉగ్రవాదులను ప్రోత్సహించడేమనని, దేశాన్ని ముక్కలు చేయడమేనని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రజల కమిట్‌మెంట్ ఎంతో స్పెషల్

భారత ఉజ్వల భవిష్యత్ కోసం తెలంగాణ ప్రజలు ప్రతిన బూనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల కమిట్ మెంట్ ఎంతో స్పెషల్ అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ తనకెంతో ప్రత్యేకమని, పదేండ్ల క్రితం ఇక్కడే ఒక సభ పెట్టానన్నారు. ఆ సభకు టికెట్ పెట్టామని, ఆ దేశ చరిత్రలో టర్నింగ్ పాయింట్‌గా నిలిచిందన్నారు. దేశంలోని నిరాశకు కూడా ఆశ చిగురించిందని చెప్పారు. అదే మాదిరిగా ఇప్పుడు కూడా ఎల్‌బీ స్టేడియం సభకు వచ్చిన జనసందోహాన్ని చూస్తుంటే తెలంగాణ ప్రజల మూడ్ ఏంటనేది తెలుస్తోందని, బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంను ప్రజలు వద్దనుకుంటున్నారని స్పష్టం చేశారు.

జూన్ 4న దేశ ప్రజల సంకల్పం గెలవబోతోంది

జూన్ నాలుగున ఫలితాలు ఎలా ఉండబోతున్నాయో తెలంగాణ ప్రజల మూడ్ చెబుతోందన్నారు. జూన్ 4 జూన్ తర్వాత ఏం జరుగుతుందనేది తనకు స్పష్టంగా కనిపిస్తోందని, జూన్ 4 తర్వాత 140 కోట్ల ప్రజలు విజయాన్ని సాధిస్తారని, భారతదేశ విరోధులు మాత్రం ఓడిపోతారని స్పష్టం చేశారు. సీఏఏ, యూనిఫాం సివిల్ కోడ్, ట్రిపుల్ తలాక్ ను వ్యతిరేకించేవారు, 370 ఆర్టికల్‌ను, త్రిపుల్ తలాక్‌ను, సంతృప్టీకరణ రాజకీయాలను, అవినీతిని సమర్థించేవారు ఓడిపోతారని స్పష్టం చేశారు.

బీజేపీ ఓటు వేయడమే దేశ సమస్యలకు సమాధాన

దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు సమాధానం సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయడమేనని స్పష్టం చేశారు. హైదరాబాద్ సొల్యూషన్ సిటీ అని కొనియాడిన మోదీ ఇక్కడ ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. కానీ దేశం అవినీతి సమస్యను అధిగమిస్తుందా..?, లక్షల కోట్ల స్కామ్ చేసిన పార్టీలను దాటు-కుని ముందుకు వెళ్తుందా..?, యువతను పట్టించుకోని పార్టీలు దేశ భవిష్యత్ ను మారుస్తాయా?, ప్రతి ప్రాజెక్టులో కరెప్షన్ చేసే పార్టీలు.. దేశంలో ఆధునిక మౌలిక వసతులను కల్పిస్తాయా..? ఈ అవంతరాలన్నింటినీ దేశం అధిగమించేలా ఎవరు చేస్తారు..? అని ప్రశ్నించారు.

ఇవన్నీ చేసేది మోదీ కాదని, ప్రజలు వేసే ఓటు అని వ్యాఖ్యానించారు. మోడీ చేయలేని పనులను ఓటు చేస్తుందన్నారు.

మోదీని గద్దె దించేందుకు కాంగ్రెస్ కుట్ర

ప్రధానిగా మోదీ సేవ దేశానికి అవసరమని భావించిన ప్రజలు కేంద్రంలో బీజేపీకి అవకాశం ఇవ్వడం కాంగ్రెస్ కూటమికి నచ్చడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే మరోసారి కేంద్రంలో మోడీ రాకుండా చేయాలని కుట్ర చేస్తున్నార ని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటు వేయడమంటే.. మళ్లీ పాత రోజులు వచ్చినట్లేనని స్పష్టం చేశారు. దేశంలోకి ఉగ్రవాదులు ఎంటర్ కావొద్దంటే.. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, ఇండియా కూటమితో చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

ఐడియా ఆఫ్ ఇండియాపై కాంగ్రెస్‌కు కనీస అవగాహన లేదు

దేశాన్ని విదేశీ కళ్లద్దాల్లో చూసే కాంగ్రెస్‌కు ఐడియా ఆఫ్ ఇండియా అనేదానిపై కనీస అవగాహన కూడా లేదని విమర్శించారు.

వెయ్యేంళ్ల సంస్కృతి, సత్యమేవ జయతే, అహింస పరమోధర్మ:, బుద్ధం శరణం గచ్చామీ, గాడ్ ఈజ్ గ్రేట్.. ఇవన్నీ.. ఐడియా ఆఫ్ ఇండియా అని గుర్తు చేశారు. కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీ)కు ఒక ఫిలాసఫర్ ట్యూషన్ చెప్పి కొన్ని ఐడియాలు ఇస్తున్నారని, అయోధ్య రామమందిరం నిర్మాణం జరగొద్దని చెప్పారని, పూజలు కూడా నిర్వహించకుండా అడ్డుకోవాలని యువరాజుకు చెప్పాడని మండిపడ్డారు. దేశంలోని ప్రజలు రాముడిని పూజించొద్దా..?, రాముడిని పూజిస్తే దేశ ద్రోహమా..? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ కు మీక ఓటేస్తే అది కాంగ్రెస్ కు వేసినట్లేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు వేసే ఓటుతో ఆ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాద ని, అందుకే కమలం పువ్వు గుర్తుకు ఓటేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ తో పాటు ఇతర లోక్ సభ స్థానాల్లో పాత గెలుపు రికార్డులను బద్దలుచేయాలని పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలోని ప్రతి లోక్ సభ సీటును బీజేపీ గెలుస్తుందన్నారు.అందుకు దాదాపు అన్ని పోలింగ్ బూత్‌లలో పార్టీని గెలిపించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతీ ఇంటికి వెళ్లి ప్రతీ కుటుంబాన్ని కలిసి మోదీని ఆశీర్వదించాలని కోరాలని, తద్వారా ప్రతీ ఇంటికి మోదీ చేరడంతోపాటు శ్రీరాముడు కూడా వెళ్తాడని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ ఎన్నికల్లో సికింద్రాబాద్, చేవేళ్ల, మేడ్చల్ మల్కాజిగిరి, భువనగిరి, హైదరాబాద్ ఎంపీ అభ్యర్థులు కిషన్‌రెడ్డి, కొండా విశ్వేశ్వరరెడ్డి, ఈటల రాజేందర్, బూర నర్సయ్యగౌడ్, మాధవీలతను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

నారాయణపేటలో

తెలంగాణను కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దోచుకుంటుంటే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో దోచుకుంటోందని ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మహబూబ్‌నగర్‌లో ఎంపీ అభ్యర్థి డీకే. అరుణకు మద్దతుగా నారాయణపేటలో నిర్వహించిన బహిరంగసభలో ప్రధాని పాల్గొని మాట్లాడారు. ఢిల్లిలోనూ ఆర్ఆర్ ట్యాక్స్ పై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోందని, ఆర్ఆర్ ట్యాక్స్ విషయంలో తాను ఎవరి పేరు చెప్పలేదని, అయినా సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారని పేర్కొన్నారు.

రేవంత్ స్పందించడం చూస్తుంటే ఆర్ఆర్ ట్యాక్స్ ఎవరు వసూలు చేస్తున్నారో అర్థమవుతోందన్నారు. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తమ స్వార్థానికి వాడుకున్నారని దుయ్యబట్టారు. కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఈ ప్రాంతానికి ఉందని, సాగునీటి ప్రాజెక్టులకు వేల కోట్లు ఇచ్చినా సద్వినియోగం కాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు హిందువులు, హిందువుల పండగలు అన్నా ఇష్టం లేదని, తాను గుడికి వెళ్తే దేశ వ్యతిరేక పని చేస్తున్నానని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.

దేశంలో హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మతపరమైన రిజర్వేషన్లు ఇస్తే మతమార్పిడులు పెరిగిపోతాయని హెచ్చరించారు. ముస్లిం రిజర్వేషన్ల కోసం ఎంతో కృషి చేస్తున్న కాంగ్రెస్ ఎస్సీల రిజర్వేషన్లను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. దేశాన్ని కులాలు, మతాల పేరిట విభజించాలని కాంగ్రెస్ చూస్తోందని దుయ్యబట్టారు. దేశం ఏమైనా కాంగ్రెస్‌కు అవసరం లేదని, ఆ పార్టీకి రాజకీయ లబ్దిమాత్రమే కావాలన్నారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ణయించే ఎన్నికలని గుర్తు చేశారు.

మోడీ గ్యారెంటీ- అంటే అభివృద్ధి కి గ్యారెంటీ అని %ొ% రాబోయే అయిదేళ్లలో మూడు కోట్ల ఇళ్ల నిర్మాణానికి గ్యారెంటీ అని 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఉచిత వైద్యానికి గ్యారంటీ అని చెప్పారు. గడిచిన పదేళ్లలో తెలంగాణకి లక్షల కోట్లు అందించామని, అయితే వాటితో బీఆర్ఎస్ తన జేబులనునింపుకుందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ కూటమీ అబద్దపు హామీలు ఇస్తోందని, అలాంటి హామీలతోనే తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పదేళ్లలో ఎంత అవినీతి చేసిందో.. కాంగ్రెస్ కొన్ని నెలల్లోనే అంతకంటే ఎక్కువ చేయాలని చూస్తోందని మండిపడ్డారు.

బీఆర్ఎస్ చేసిన స్కామ్ ఫైళ్లపై కాంగ్రెస్ కలం కూడా కదిలించడానికి సిద్ధంగా లేదన్నారు. బీఆర్ఎస్‌కు జిరాక్స్ కాపీలాగా కాంగ్రెస్ మారిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఆర్ టాక్స్ వేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ఢిల్లీలో చాలా చర్చలు నడుస్తున్నాయని తెలిపారు. పాలమూరు ప్రాంత రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా తెలంగాణలో పరిస్థితిని మార్చాలంటే బీజేపీ నేతలను ఎంపీలుగా ఎన్నుకోవాలని కోరారు. ఇక్కడి రైతులు ఇతర ప్రాంతాలకు వలస వెళు ్తన్నారని చెప్పారు.

# పేదల విరోధి బీజేపీ

ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆ ప్రసంగం ఆయన మాటల్లోనే.. 'రాజన్నసిరిసిల్ల జిల్లా.. దేవుని పేరుమీద ఉండాలని, వేములవాడ రాజన్న పేరు పెట్టి.. రాజన్నసిరిసిల్ల జిల్లాగా పెట్టుకున్నం. ఇక్కడికి నిన్ననే ప్రధాని మోదీ వచ్చిండు. ఆయన పక్కనే బండి సంజ య్ ఉన్నడు. పొద్దున లేస్తే దేశం కోసం ధర్మం కోసం మాట్లాడే మోదీ.. హిందూహిందూ అని కొట్టుకునే బండి సంజయ్.. వేములవాడకు ఒక్క రూపాయి ఇస్తమని చెప్పింండ్రా? ఈ దేవస్థానాన్ని బాగుచేస్తమని చెప్పింండ్రా? నాడు దేవాలయ ప్రాంతం ఇరుకుగా ఉంటే.. నేనే 35 ఎకరాల స్థలాన్ని చెరువులోంచి ఇప్పించి, అభివృద్ధి చేయించిన. అయినా ఏనాడూ దేవుడి పేరు చెప్పి ఓట్లు అడగలేదు. ఇప్పుడు దేవుని పేరు చెప్పి ఓట్లు అడిగేటోళ్లు దేవునికి ఒక్క రూపాయికి కూడా ఇవ్వలేదు.

చేనేతల కోసం రూ.50 లక్షలతో ట్రస్టు

ఆనాడు చేనేత బిడ్డలు ఆత్మహత్యలు చేసుకుంటుంటే పార్టీ నుంచి రూ.50 లక్షలు తెచ్చి ఒక ట్రస్టు ఏర్పాటు చేసిన. స్వరాష్ట్రం వచ్చిన తర్వాత కేటీఆర్ ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా అనేక పథకాలు తెచ్చుకున్నం. రంగులు, రసాయనాలు తెచ్చుకున్నం. సిరిసిల్లకు ఒక టెక్స్‌టైల్ పార్క్ కావాలంటే మోదీ ఇవ్వలేదు. అయినా రాష్ట్రం చేతిలో ఉన్నంతలో బతుకమ్మ చీరెలు, స్కూల్ యూనిఫాంలు ఇచ్చి కాపాడుకున్నం. మరమగ్గాల కార్మికులను ఆదుకున్నం. కనీసం నెలకు రూ.15 వేల నుంచి రూ.20 వేలు జీతం వచ్చేలా పనులు చేసుకున్నం. కాంగ్రెస్ సర్కారు అన్నీ బంద్ పెట్టింది. పాత బకాయిలు ఇవ్వటం లేదు. కొత్త ఆర్డర్లూ ఇస్తలేదు. పేదలకు బట్టలు, చేనేతలకు పని దొరుకుతుందని మేము ప్రారంభిస్తే.. ఈ ప్రభుత్వం ఎందుకు బంద్ పెట్టింది?

బీజేపీ గెలిస్తే మళ్లీ గోసే

పదేండ్ల కిందట విదేశాల్లోని నల్లధనం తీసుకోస్తానని మోసపూరిత హామీ ఇచ్చిండు మోదీ. ప్రతి ఒక్కరి అకౌంట్‌లో రూ.15 లక్షలు వేస్తామన్నడు. 'సిరిసిల్లలో ఎవరికైనా వేసిండా? బండి సంజయ్ మీకు తెచ్చి ఇచ్చిండట కదా?.. అని కేసీఆర్ అడగ్గానే లేదు అంటూ ప్రజలు ఖాళీ చేతులు ఊపుతూ సమాధానం ఇచ్చారు' సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ ఏమైంది? అమృత్‌కాల్ వచ్చిందా? అచ్చేదిన్ వచ్చిందా? బేటీ పడావో బేటీ బచావో ఏమైనా వచ్చిందా? జన్‌ధన్ ఖాతా ఏమైంది? అంటే ఏమీ రాలేదు. అంతా గ్యాస్.. ట్రాష్. ఏ పేదకూ ఏం జరగలె. గొల్లకుర్మకు గొర్లు ఇస్తామంటే దాన్నీ అడ్డుకున్నరు. మళ్లీ బీజేపీ గెలిస్తే పెట్రోల్ ధరలు రూ.400 అవుతయ్. ఆలోచన చేయకపోతే మోసపోయి గోసపడతం.

రూ.4 వేల పెన్షన్ రానేరాదు

తెలంగాణలో మోసపూరిత హామీలు ఇచ్చి, అరచేతిలో వైకుంఠం చూపెట్టి గద్దెకెక్కిన కాంగ్రెస్ ఉచిత బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదు. మహిళలకు రూ.2,500 ఇవ్వలేదు. రూ.2 లక్షల రుణమాఫీ చేయలేదు. ఉచిత బస్సుల్లో ఒకవైపు ఆడవాళ్లు సర్కస్ చేసినట్టు తన్నుకుంటున్నరు. మరోవైపు ఆటోరిక్షా కార్మికులు రోడ్డునపడి అన్నమో రామచంద్రా అని ఏడుస్తున్నరు. రైతులకు రైతుబంధు వచ్చిందా? అవి ఇక రావు. రైతుబంధు రాలె, కరెంటు రాలె, నీళ్లు రాలె, మరమగ్గాలు మూతబడే పరిస్థితి, చేనేతలు చనిపోయే పరిస్థితులు వచ్చాయి. సిరిసిల్లలో ఉన్న రచయిత పెద్దింటి అశోక్ వంటి రచయితలు.. విద్యార్థులు, యువకులు, చదువుకున్నవారు, మేధావులు ప్రజలను చైతన్యం చేసి, చర్చపెట్టి ఓటు వేయించాయి. అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ మళ్లీ ఓట్లు అడుగుతున్నది. కల్లాల్లో ధాన్యం తడిపోతున్నది. వడ్లు తడిసిపోతే అడిగే దిక్కులేదు. కొనే దిక్కులేదు. పెన్షన్‌దారులకు రూ.4 వేల పెన్షన్ రాదు. వచ్చే అవకాశమే లేదు. ఏ హామీ అమలు అయితదన్న నమ్మకం లేదు.

చెన్నమనేని రాజేశ్వర్‌రావు మేనల్లుడే వినోద్

బోయినపల్లి వినోద్‌కుమార్ చదువుకున్న వ్యక్తి. ఒక మంచి అడ్వకేట్. 2001 నుంచి తెలంగాణ సాధన కోసం నాతో పాటు ఉద్యమంలో ఉన్నడు. తొలినాళ్ల నుంచీ ఉద్యమంలో పాల్గొన్నడు. ఈ రాష్ట్రాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళ్లటంలో భాగస్వామ్యమైన వ్యక్తి. బ్రహ్మాండమైన పనులు చేసిండు. పార్లమెంట్‌లో మనకోసం కొట్లాడే వ్యక్తి. సిరిసిల్ల మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రాజేశ్వర్‌రావు సేవలు మీకు తెలుసు. ఆయన మేనల్లుడే వినోద్‌కుమార్. ఒక కమ్యూనిస్టు కుటుంబం నుంచి వచ్చి తెలంగాణ కోసం కొట్లాడిండు. వినోద్‌కుమార్‌తో పాటు చాలామంది బీఆర్ఎస్ ఎంపీలు గెలువబోతున్నరు. నంబర్ వన్ మెజార్టీ ఇచ్చి వినోద్‌కుమార్‌ను గెలిపించాలి.

జిల్లా కావాలంటే ఎవ్వరూ చేయలె

ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఇదే చౌరస్తాలో సిద్దిపేట జిల్లా కావాలని అడిగిన. కానీ ఎవ్వరూ చెయ్యలె. తెలంగాణ వచ్చిన తర్వాత, నేను సీఎంగా అయిన తర్వాత, హరీశ్‌రావు మంత్రి అయిన తర్వాత సిద్దిపేటను జిల్లాగా చేసుకున్నం. సిద్దిపేటను జిల్లా చేయటమే కాదు రైలు తెచ్చుకున్నం. గోదావరి నీళు ్ల తెచ్చుకున్నం. ప్రజల సౌలభ్యం కోసం సిద్దిపేట జిల్లాను చేసినం. కానీ ఈ మూర?పు ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తా అంటున్నది.

తెలంగాణలో మోసపూరిత హామీలు ఇచ్చి, అరచేతిలో వైకుంఠం చూపెట్టి గద్దెకెక్కిన కాంగ్రెస్ ఉచిత బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదు. బస్సుల్లో ఆడవాళ్లు సర్కస్ చేసినట్టు తన్నుకుంటున్నరు. ఆటోరిక్షా కార్మికులు రోడ్డునపడి అన్నమో రామచంద్రా అని ఏడుస్తున్నరు.

సిరిసిల్ల జిల్లాను కాపాడే బాధ్యత నాది

కరీంనగర్ గడ్డ చైతన్యవంతమైన గడ్డ. తెలంగాణను కాంగ్రెస్ అవమానిస్తే నేను ఎంపీగా రాజీనామా చేసిన. మీరే అంతా ఏకమై సద్దిగట్టి 2.5 లక్షల ఓట్లతో నన్ను ఎంపీగా గెలిపించి, తెలంగాణ ఉద్యమ గౌరవాన్ని పెంచిన గడ్డ ఈ కరీంనగర్ గడ్డ. ఈ క్లిష్టసమయంలో కరీంనగర్ గడ్డ తెలంగాణ గౌరవాన్ని కాపాడాలె. గులాబీ జెండా గౌరవాన్ని కాపాడాలె. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల జిల్లాను రద్దు చేస్తామంటున్నరు. సిరిసిల్ల జిల్లా ఉండాల్నా? పోవాల్నా? సిరిసిల్ల జిల్లా ఉండాలంటే వినోద్‌కుమార్ గెలవాలె. జిల్లా రద్దుచేస్తానంటే అడ్డంబడి కొట్లాడేటోడు.. యుద్ధం చేసేటోడు కావాలె. మీరు నాకు బలాన్నిస్తే సిరిసిల్ల జిల్లాను కాపాడే బాధ్యత నాది. ఎంతకైనా యుద్ధం చేద్దాం. ఈ ఎన్నికల్లో సిరిసిల్ల జిల్లా కాపాడుకోవాలన్నా, గోదావరి జలాలు కాపాడుకోవాలన్నా, నేత కార్మికుల జీవితాలు మునుపటి లెక్క బాగుండాలన్నా బీఆర్ఎస్‌ను గెలిపించాలి. ఎంపీ బండి సంజయ్‌కు, వినోద్‌కు ఏమన్నా పోలిక ఉన్నదా? బండి సంజయ్ మాట్లాడితే మనకు ఏమైనా అర్థమైతదా? ఆయన మాట్లాడేది ఏం భాష? హిందీయా? ఇంగ్లిషా? తెలుగా?

సిద్దిపేట మెజార్టీ.. లక్ష

సిద్దిపేట జిల్లా కలెక్టర్‌గా వెంకట్రామిరెడ్డి ఎంతో సేవ చేశారు. ఊర్లలో ఉన్న మొక్కలు ఆయన హయాంలో నాటించినవే. హరీశ్ నాయకత్వంలో సిద్దిపేటను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నం. వెంకట్రామిరెడ్డి పదవులకు, డబ్బులకు ఆశపడి రాలె. ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్నరు. ఆయనను గెలిపిస్తే 7 నియోజకవర్గాల్లో కల్యాణ మండపాలు కట్టి ఒక్క రూపాయికే పేదలకు పెండ్లిళ్లు జరిపిస్తా అన్నరు. రూ.100 కోట్లతో ట్రస్టు పెట్టి పేద విద్యార్థులకు చదువు చెప్పిస్తా అన్నరు. అలాంటి నాయకుడు గెలవటం అందరికీ గౌరవం, ప్రజలందరికీ లాభం. అభివృద్ధి కొనసాగాలంటే, మన హక్కులు రావాలంటే.. మన నీళ్లు మనకు ఉండాలంటే.. కచ్చితంగా అసెంబ్లీ ఎన్నికల్లో హరీశ్‌రావుకు ఇచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీని.. లక్ష మెజార్టీ ఇచ్చి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి' అని పిలుపునిచ్చారు. సిద్దిపేట మెజార్టీ ఎంత? అని కేసీఆర్ ప్రశ్నించగా.. లక్ష అని ప్రజలు పెద్దగా కేకలు వేస్తూ బదులిచ్చారు. సిద్దిపేట మెజార్టీతోనే వెంకట్రామిరెడ్డి గెలుస్తారని కేసీఆర్ అన్నారు. వెంకట్రామిరెడ్డి గెలుపులో సిద్దిపేట, మెదక్ గెలుపు ఉన్నదని తెలిపారు. ఏ రోజు వచ్చినా తమ బిడ్డగా ప్రేమను చూపిస్తున్నారని, అదే ప్రేమతో, అదే ఉత్సాహంతో పనిచేసి లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సిద్దిపేటలో నాకు చాలా గొప్పగా స్వాగతం పలికారు. నా గుండెల నిండా సంతోషం కలిగింది. ఒకనాడు ఇదే అంబ్కేదర్ చౌరస్తాలో నేను కరీంనగర్‌కు ఉద్యమం కోసం పోతుండే గుండెలనిండా ధైర్యాన్నిచ్చిన గడ్డ సిద్దిపేట గడ్డ. సిద్దిపేట కన్నబిడ్డను. కాబట్టి సిద్దిపేట మట్టికి నా వందనం. కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపించి, అలవిగాని హామీలిచ్చి గదెనెక్కింది. రైతుబంధు పడలేదు. కరెంట్ కోతలు మొదలైనయ్. రంగనాయకసాగర్ ఎండబెట్టింండ్రు. రైతుల పండలు ఎండబెట్టింండ్రు. కాంగ్రెస్ 6 ప్రధాన హామీలతో 420 హామీలిస్తే ఏ ఒక్కటీ జరగలేదు.

నరేంద్ర మోదీ వచ్చి గోదావరి నీళ్లను ఎత్తుకపోతమని అంటుండు. ఇక్కడున్న కాంగ్రెస్‌వాళ్లు నోళ్లు మెదపరు. బీఆర్ఎస్ హయాంలో గోదావరి నుంచి నీళ్లు తెచ్చి అప్పర్‌మానేరు బాగు చేసుకున్నాం. నీళ్లతో మిడ్‌మానేరు కళకళలాడింది. ఇప్పుడు దాన్ని కూడా ఎండబెట్టిండ్రు. ఇప్పుడు గోదావరి పోతే, తెలంగాణ ఆశలు ఆవిరై పోతయ్. ఆలోచించి, చర్చించి ఓటు వేయాలి.

కేటీఆర్‌తో కరచాలనం..

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్‌షోలో తనను కలిసేందుకు ఆసక్తి చూపుతున్న ప్రజలతో కరచాలనం చేస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్

లక్ష మెజార్టీతో గెలిపించాలి

తెలంగాణలో అభివృద్ధి కొనసాగాలంటే, మన హక్కులు మనకు దక్కాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవాలి. అసెంబ్లీ ఎన్నికల్లో హరీశ్ ఇచ్చిన మెజార్టీని మించి, ఈసారి సిద్దిపేట నుంచి లక్ష మెజార్టీ ఇచ్చి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి. కరీంనగర్‌లోఉన్నత విద్యావంతుడైన వినోద్‌ను పార్లమెంటుకు పంపాలి.

# మెట్రో విస్తరణ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం

అంటూ సీఎం గుర్తు చేశారు. 10 ఏళ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు ఒక కొత్త ప్రాజెక్టు రాలేదని చెప్పారు.

శుక్రవారం గోషామహల్ కార్నర్ మీటింగ్ లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ అభివృద్ధి జరగాలన్నా కొత్త ప్రాజెక్టులు రావలన్నా కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటే సులువుగా సాధ్యం అవుతోందన్నారు. పాతబస్తీ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగెలుపు తోనే అభివృద్ధి సాధ్యం అవుతోందన్నారు.నాలుగు శతాబ్దాలు హైదరాబాద్ ప్రతిష్ట మెరుగు వాలంటే కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యం అవుతోందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. మనుషులు, మతాల మధ్య విభేదాలు సృష్టించి గెలవాలని బీజేపీ ప్రయత్నిస్తోందని చెప్పారు. ఎంఐఎంను గెలిపిస్తే హైదరాబాద్ అభివృద్ధికి ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మోదీ, ఒవైసి హైదబాద్‌కు మెట్రో తీసుకు రాలేదని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మెట్రో వచ్చిందని గుర్తు చేశారు.పదేళ్లు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం హైదరాబాద్ లో మెట్రో విస్తరణ ఎందుకు చేపట్టలేదని ఆయన ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు మోడీ ఒక్క పైసా కూడా ఇవ్వడంలేదన్నారు. మూసీ అభివృద్ధితో హైదరాబాద్, సికింద్రాబాద్ మరింత అభివృద్ధి సాధిస్తోందని చెప్పారు. ఆరుగ్యారెంటీల్లో ఇప్పటికే ఐదింటిని అమలు చేసినట్లు చెప్పారు. ఆర్టీసీలో మహిళలు ఉచిత ప్రయాణ కల్పించామని గుర్తు చేశారు.ఐదువందలకే గ్యాస్ సిలిండర్ ఇచ్చమని చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంచామన్నారు. పాతబస్తీ ప్రజలు ఆలోచించి ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు.20 ఏళ్లుగా హిందూ ముస్లింల మధ్య ఎలాంటి గొడవలు లేవు మత సామరస్యంతోనే హైదరాబాద్‌కు ఐటీ సంస్థలు వచ్చాయని చెప్పారు. పాతబస్తీ ప్రజలు కర్ఫ్యూ మర్చి పోయారన్నారు.

అయితే బీజేపీ గొడవలు సృష్టించి హైదరాబాద్‌కు వచ్చే పరిశ్రమలు గుజరాత్‌కు తరలించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ, ఎంఐఎం విద్వేష ప్రసంగాలు వినవద్దని సీఎం రేవంత్ రెడి చెప్పారు. కాంగ్రెస్ లో చేరిన వంగ లక్ష్మన్ గౌడ్‌ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.

### ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుపై

# అరెస్ట్ వారెంట్ జారీ

**హైదరాబాద్, మే 10 (అక్షరం న్యూస్) :**

తెలంగాణలో సంచలనం సృష్టించిన 'ఫోన్ ట్యాపింగ్ కేసు'లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. సీఆర్‌పీసీ 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్‌అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యంలో సీఆర్పీసీ 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి ఈసీ నోటీసులు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేసింది. మాజీ సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన ఈసీ.. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకు సీఎం రేవంత్‌కి నోటీసులు జారీ చేసింది. 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది.ఎన్నికల ప్రచారంలో భాగంగా బహిరంగ సభల్లో మోడల్ కోడ్‌ను ఉల్లంఘిస్తూ కేసీఆర్‌ను వ్యక్తిగతంగా దూషించేలా సీఎం రేవంత్ రెడ్డి అసభ్య పదజాలంతో మాట్లాడారని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌రెడ్డి చేసిన ఫిర్యాదుపై ఈసీ చర్యలు తీసుకుంది. దీనిపై 48 గంటల్లో సమాదానం ఇవ్వాలని కాంగ్రెస్ కు ఆదేశాలు జారీ చేసింది. నిర్ణీత గడువులోగాఎలాంటి వివరణ రాని పక్షంలో%ొ% తదుపరి సూచన లేకుండా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించింది.

## రేపటి నుంచి హైదరాబాద్ సిటీలో ఆంక్షలు

పోలింగ్? రోజున పోలింగ్? కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్? అమల్లో ఉంటుందని ఆ రూల్స్‌లో పేర్కొన్నారు. పోలింగ్? పరిధిలో అయిదుగురు కానీ, అంతకుమించి గుమిగూడొద్దని స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకూ అన్ని రకాల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లో ఉంటుందని తెలిపారు.

మూడు రోజులు మద్యం షాపులు బంద్

ఏ లైసెన్సు కింద అనుమతి ఉన్నా మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉంటాయని పోలీసులు తెలిపారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి ఓటర్లు రెండు క్యూలైన్లలో ఉండాలని, పురుషులు, మహిళలకు వేర్వేరుగా మాత్రమే ఉంటాయని తెలిపారు. రెండు కంటే ఎక్కువ లైన్లలో ఉండడాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టం చేశారు. ఈ ఆదేశాలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలుంటాయని మూడు కమిషనరేట్ల పోలీసు కమిషనర్లు హెచ్చరించారు.

మద్యం డ్రై డే కచ్చితంగా అమలు

రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిసినప్పటి నుంచి పోలింగ్? పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్? రాజ్? ఆదేశాలు జారీ చేశారు. అదే విధంగా ఓట్ల లెక్కింపు రోజున మద్యం దుకాణాలు తెరవరాదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీ సాయంత్రం 5గంటల నుంచి 13వ తేదీ సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. జూన్? 4న ఓట్ల లెక్కింపు రోజున సాయంత్రం 5 గంటల వరకు మూసి వేయాలని ఆదేశించారు. ఒకవేళ రీపోలింగ్? ఉన్నట్లయితే ఆ ప్రాంతంలో సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని వెల్లడించారు. మద్యం డ్రై డేను కచ్చితంగా అమలు చేయాలని ఎక్సైజ్? శాఖకు సీఈవో స్పష్టం చేసింది.

ఆంక్షలు ఇవే..

అయిదుగురు మించకుండా ఒక ఇంటి నుంచి ఇంకో ఇంటికి వెళ్లడానికి వీల్లేదు.

మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు, ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించడం నిషేధం.

బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలకు అనుమతి లేదు.

వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం నిషేధం.

పోలింగ్ కేంద్రాలకు కిలోమీటరు దూరంలో కర్రలతో కూడిన జెండాలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధం.

ఆత్మరక్షణ కోసం కర్రలు, తుపాకులు, మారణాయుధాలు వినియోగించడంపై నిషేధం.

మద్యం, కల్లు దుకాణాలు, బార్లు, మద్యం విక్రయించే అన్ని సంస్థలూ మూసేయాలి.

### కేజ్రీవాల్ జైలు నుంచి

# విడుదల...

న్యూఢిల్లీ: మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తీహార్ జైలు నుంచి శుక్రవారం సాయంత్రం విడుదలయ్యారు. జూన్ 1వ తేదీ వరకూ ఆయనకు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో జైలు అధికారులు ఆయనను సాయంత్రం విడుదల చేశారు. జైలు వెలుపల పార్టీ కార్యకర్తలు, ప్రజలు ఆయనకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కేజ్రీవాల్ భార్య సునీత కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తదితరులు జైలు బయట ఆయనకు స్వాగతం పలికారు. ఆలివ్ టీషర్ట్‌లో ఉన్న కేజ్రీవాల్ కారులో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు కదిలారు.

కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్ షరతులివే..

హనుమాన్ ఆశీర్వాదం వల్లే...

హనుమాన్ ఆశీర్వాదం వల్లే మళ్లీ ప్రజల ముందుకు వచ్చానని, తనను ఆశీర్వదించిన కోట్లాది మంది ప్రజలకు కృతజ్ఞతలని ఈ సందర్భంగా కేజ్రీవాల్ అన్నారు. శనివారం సాయంత్రం కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ మందిరాన్ని దర్శిస్తానని, మధ్యాహ్నం ఒంటి గంటకు పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో నిర్వహిస్తామని తెలిపారు. తీహార్ జైలు గేట్ నెంబర్ 3 నుంచి కేజ్రీవాల్‌ను విడుదల చేసేందుకు తొలుత ఏర్పాట్లు చేశారు. అయితే ఆ తర్వాత గేట్ నెంబర్ 4 నుంచి విడుదల చేయడంతో ఆయన గేట్ నెంబర్ 3 వరకూ వచ్చి తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించారు.

# కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విస్తృత ప్రచారం...

ఖమ్మం, మధిర, కొత్తగూడెంలలో ఓట్ల అభ్యర్థన ..









**ఖమ్మం/ తల్లాడ మే 10 (అక్షరంన్యూస్)**

మధిర/కొత్తగూడెం/ఖమ్మం:కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి ఉభయ జిల్లాల్లో విస్తృత ప్రచారం చేశారు. శుక్రవారం ఉదయం మధిర లో మార్నింగ్ వాకర్లతో కలిసి ఓట్లు అభ్యర్థించారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. ఆ తర్వాత ఈత మిత్రులతో కలిసి .. తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మధిరలో కాంగ్రెస్ కార్యాలయంలో.. ముస్లిం మైనారిటీల సదస్సులో మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీని మత రాజకీయాలు చేస్తోందని.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం కొత్తగూడెంలో ముస్లిం ఐక్యవేదిక ఆత్మీయ సమ్మేళనంలో స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కడదామని పిలుపునిచ్చారు.

నరసయ్య పార్థివదేహానికి నివాళి

కొత్తగూడెంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బందుల నర్సయ్య అనారోగ్యంతో మృతిచెందగా.. ఆయన నివాసానికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి రామ సహనం రఘురా%శ్% రెడ్డి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగరేణి బొగ్గు గాని ప్రాంతాన్ని సందర్శించి కార్మికులు, అధికారులతో కలిసి మాట్లాడారు. సదా అండగా ఉంటామని అభయమిచ్చారు.

ఖమ్మంలో.. రఘునాథపాలెం మండలం వీవీ.పాలెం, నగరంలోని ఖమ్మం ఖిల్లా ప్రాంతంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వామపక్ష శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఫ్లాగ్‌మార్చ్ చేసిన అధికారులు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ :**

పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హకును వినియోగించుకోవాలని మైలార్ దేవ్ పల్లి ఇన్‌స్పెక్టర్ మధు అన్నారు. సెంట్రల్ ఫోర్సు, లోకల్ పోలీస్ సిబ్బందితో కలిసి మైలార్ దేవ్ పల్లి, మధువన్ కాలనీ హౌసింగ్ బోర్డ్ కాలనీ కాటేదాన్ ఏరియాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజల్లో అభద్రతాభావాన్ని తొలగించి వాళ్ళు ఓటు హక్కు సద్వినియోగం చేసుకునేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఏసిపి రాజేంద్రనగర్, ఎస్ హెచ్ ఓ మైలార్‌దేవ్‌పల్లి, ఎస్‌ఐ లు పాల్గొన్నారు.

## చుండూరు-కారంచెడు నరమేధమే ఖమ్మంలో పోటీ...

**దళిత బహుజనులను అణచివేసేకమ్మ, రెడ్డిలను ఓడించండి..**

**బహుజన మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాంద్ర మల్లయ్య యాదవ్**




**ఖమ్మం/ తల్లాడ మే 10 (అక్షరంన్యూస్)**

కారంచెడు, చుండూరులలో నరమేధాన్ని సృష్టించిన రక్తమే ఖమ్మం గడ్డపై పోటీ చేస్తుందని, ఆ కమ్మ, రెడ్డిలను ఓడించాలని బహుజన మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాంద్ర మల్లయ్య యాదవ్, మాల గుదపదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ధారా వెంకయ్యలు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... బహుజన మహాసభ రాష్ట్ర కమిటీ, బహుజన కమ్యూనిస్టు పార్టీ లు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంతోని సురేష్ దక్కలికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఖమ్మం జిల్లాలోని దళిత బహుజన కులాలు అంతోని సురేష్ దక్కలికి మద్దతు నిచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కాంగ్రెస్, బిజెపి లు దళిత బహుజన జాతులను వంచించే పార్టీలేనని అన్నారు. బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ కాదు అని, బహుజన రాజ్యమే ప్రత్యామ్నాయం అన్నారు. బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారా బోయిన వెంకట యాదవ్ మాట్లాడుతూ.. బిజెపి ఈ ఎలక్షన్ క్యాంపెయిన్ గా శ్రీరామున్ని తీసుకువచ్చింది. కానీ ఆ శ్రీరాముడే శంభుకున్ని చంపి ఆనాడే తన కుల ఆధిపత్యాన్ని చాటాడన్నారు. అందుకే మతోన్మాద పార్టీ అయిన బీజేపీ దళిత బహుజన జాతులను ఏ స్థాయిలో ఉంచుతుందో బహుజన సమాజం అర్థం చేసుకోవాలన్నారు.బహుజన కమ్యూనిస్టు పార్టీ పార్లమెంట్ అభ్యర్థి అంతోనీ సురేష్ మాట్లాడుతూ.. నన్ను గెలిపించినట్లయితే ఈ జిల్లాలో పేదరికంను నిర్మూలిస్తానని, ఇంటి స్థలంలేని ప్రతి కుటుంబానికి 100 గజాల స్థలం విచ్చేలా పార్లమెంట్లో నా గలాన్ని విప్పుతానని, మీకు సేవకుడిగా ఉంటానని ఖమ్మం జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేసి తనకు ఓటేయ్యాలని ప్రాధేయపడ్డాడు. ఈ సందర్భంగా దక్కలి సంఘ రాష్ట్ర నాయకులు కర్ని రామారావు మాట్లాడుతూ.. మమ్మల్ని గుర్తించిన పార్టీకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బహుజన మహాసభ నాయకులు కంబాలపల్లి శ్రీనివాస్, బొడిగె మల్లేష్, మారెళ్ళ దానియేలు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ , ఎన్డీఏ పరీక్ష ఫలితాలలో అయిదుగురు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఉత్తీర్ణత

**-ఉత్తీర్ణత సాధించిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు**




**చొప్పదండి /కరీంనగర్,మే 10 (అక్షరం న్యూస్ )**

యూపీఎస్సీ , ఎన్డీఏ వెలుపరిచిన పరీక్ష ఫలితాలలో కరీంనగర్ జిల్లాలో పేద విద్యార్థుల అభ్యున్నతికై స్థాపించబడిన రుక్మాపూర్ సైనిక పాఠశాల నుండి విద్యనభ్యసించిన అయిదుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్ విద్యార్థులు డిసెంబర్, జనవరి మాసంలో జరిగేటువంటి ఎస్.ఎస్.బి ఇంటర్వ్యూకి సెలెక్ట్ అయ్యారుగతంలో కూడా 2022 సంవత్సరంలో ఇద్దరు విద్యార్థులు(క్యాడేట్ అశోక్ సాయి, క్యాడెట్ ఉమాకాంత్) ఎయిర్ ఫోర్స్ విభాగంలో కమిషన్డ్ ఆఫీసర్స్ గా ప్రతిభ కనబరిచారు. ఎస్.ఎస్.బి కి ఇంటర్వ్యూకి అర్హత పొందిన సందర్భంగా అట్టి అయిదుగురు విద్యార్తులు వీ. అభిలాష్, ఆర్. సిద్దార్త జీ. వినయ్ కుమార్, జే. నర్సింహులు, ఎం. విష్ణు వర్ధన్ లను తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల సెక్రెటరీ శ్రీమతి సీతాలక్ష్మి, డైరెక్టర్ కే. సీ. రావ్, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ సీఎచ్. లచ్చయ్య, ఓఎస్డీ పీ. ఎస్. శర్మ లు ఈ అయిదుగురు విద్యార్థులను, అలాగే ఈ విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేందుకు వారి విజయాల వెనుక తొడుండి అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయ బృందాన్ని కూడా మనస్ఫూర్తిగా అభినందించారు.

## కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మే 10 :**

కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్నదని జనగామ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేకల నరేందర్ అన్నారు, శుక్రవారం మండలంలోని కంచనపల్లి గ్రామ పరిధిలోని దొనబండ, కమలాపురంలో కాంగ్రెస్ నాయకులతో కలసి ఈవీఎంలతో విస్తృత ప్రచారం చేశారు, ఈ సందర్భంగా మేకల నరేందర్ మాట్లాడుతూ వరంగల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియంకావ్య భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి అన్నారు, బి ఆర్ఎస్,బిజెపిలకు డిపాజిట్ దక్కదని అన్నారు,అనంతరంమేకల నరేందర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంచనపల్లి గ్రామ అధ్యక్షులు గ్రామ నాయకులు యూత్ నాయకులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ లో చేరిన వివిధ పార్టీల కార్యకర్తలు

**కార్యకర్తలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటాం**

**రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**కోహెడ/సిద్దిపేట,10(అక్షరం న్యూస్)**

కోహెడ మండలం కూరేళ్ళ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అధ్వర్యంలో కూరెళ్ళ తాజా మాజీ సర్పంచ్ గాజుల రమేష్ అనుచరులు, మద్దతుదారులు వివిధ పార్టీల నుండి దాదాపు 30 మంది కార్యకర్తలు శుక్రవారం హుస్నాబాద్ పార్టీ ఆఫీసులో స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పున్నం ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతీ కార్యకర్తను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుందని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ప్రజలు కోరుకున్న మార్పు మొదలయిందని ప్రభుత్వ పనితీరు నచ్చి రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పొన్నం అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో... కూరెళ్ళ మాజీ సర్పంచ్ లు గాజుల రమేష్, కేతిరెడ్డి బాల్ రెడ్డి తాళ్లపల్లి ఎల్లయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గాజుల సత్తయ్య గాజుల వెంకటేశ్వర్లు మాజీ వార్డు సభ్యులు సంపంగి రామచంద్రం కోనవేణి రాజు కాంగ్రెస్ నాయకులు బండారి రవీందర్ బండారి శ్రీశైలం బత్తిని వెంకన్న బండి రవి నాయకులు యువకులు పెద్ద ఎత్తున చేరడం జరిగింది

## అగ్ని ప్రమాదం గడ్డి వాము దగ్ధం... లేగదూడ మృతి



**కరీంనగర్ /చిగురుమామిడి /మే 10 (అక్షరం న్యూస్)**

అగ్నిప్రమాదంలో గడ్డివాము దగ్ధం, లేగ దూడ మృతి చెందిన సంఘటన చిగురుమామిడి మండలం బొమ్మనపెల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కత్తుల ఎల్లయ్య వ్యవసాయ బావి వద్ద శుక్రవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో 20కేవీపీ ట్రాన్స్ఫార్మర్ యొక్క లక్సులు కొట్టేయడంతో మంటలు చెలరేగాయి. వెంటనే మంటలు పెద్ద ఎత్తున వ్యాపించాయి. మంటలు చెలరేగడం చూసి కత్తుల దేవేందర్ అనే రైతు వ్యవసాయ బావి వద్ద కు చేరుకొని మంటలను ఆర్పే ప్రయత్నం చేశాడు.అప్పటికే లేగ దూడ మంటల్లో కాలి మృతి చెందింది. పశువుల పాక లో ఉన్న మిగతా రెండు ఆవుల, ఒక లేగదూడల తాళ్లు విప్పి దూరంగా పంపించడంతో ప్రమాదం తప్పింది. అయినా 15 ట్రిప్పుల పెంట దగ్ధం కాగా, కత్తుల దేవేందర్ అనే రైతుకు చెందిన 300వందల గడ్డి కట్టలు దగ్ధమయ్యాయి.దీంతో బాధితులు బోరున విలపించారు.ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తులు చేయకపోవడం వల్లనే అగ్ని ప్రమాదం జరిగిందని రైతులు ఆరోపించారు.గత రెండు నెలల నుంచి మరమ్మతులు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు చెప్పిన పట్టించుకోలేదన్నారు.సుమారు రూ. 50,000 వరకు నష్టం జరిగిందని తెలిపారు.బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ఎన్నికలో అవంచానియ సంఘటనలు జరిగితే సహించేది లేదు ...

**ప్రశాంత ఎన్నికలే లక్ష్యం..**

**సమాస్యత్మక పోలింగ్ కేంద్రలలో ప్రత్యేక నిఘా...**

**న్యాయబద్ధంగా మండల ప్రజలు 100% ఓటు హక్కు ను వినియోగించు కోవాలి ...**

**గూడూరు సీఐ బాబురావు.**



**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ మే 10/ అక్షరం న్యూస్:-**

ఎన్నికలో అవంచానియ సంఘటనలు జరిగితే సహించేది లేదని గూడూరు సీఐ బాబురావు అన్నారు. శుక్రవారం రాత్రి కొత్తగూడ మండలంలోని సమాస్యత్మక పోలింగ్ కేంద్రలలో ప్రత్యేక నిఘా పెంచి ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుస్తు చర్యలు చేపడుతు గ్రామస్థులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా సీఐ బాబురావు మాట్లాడుతూ....రాజ్యాంగం కల్పించిన ఓటుహక్కు ను ఎలాంటి ప్రలోబాలకు లొంగకుండా న్యాయబద్దంగా ఓటు హక్కు ను వినియోగించుకోవాలని ఎన్నికల కోడ్ లో కేసులు జరిగితే ప్రతి ఎన్నికలో పోలీస్ స్టేషన్ లో బైండొవర్ చేయబడుతామని కావున శాంతి యూత వాతావరణం లో ఓటు హక్కు ను వినియోగించుకోవాలని మండల ప్రజలు 100% ఓటు హక్కు ను వినియోగించు కోవాలని. ఎలాంటి ప్రలోబాలకు గురి చేసిన 100 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఎస్సై లు దిలీప్,కానిస్టేబుల్ లు ప్రశాంత్, గణపతి, భరత్, కిషోర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గెలుపు కొరకు 13 వ వార్డులో బీజేపీ ఇంటింటా ప్రచారం

**-ప్రచారం నిర్వహించిన బీజేపీ 13 వ వార్డు నాయకుడు జిట్టా కుమార్**



**చొప్పదండి /కరీంనగర్ ,మే 10 (అక్షరం న్యూస్ )**

బండి సంజయ్ గెలుపు కోసం బీజేపీ నాయకులు చొప్పడండి లోని 13వ వార్డ్ లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో జిట్ట కుమార్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించవలసిందిగా వార్డులోని ప్రతి గడప గడపని తట్టి బొట్టు పెట్టి కరపత్రాలు పంచి ఓట్లు అభ్యర్తించారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, జిట్ట కుమార్, అర్దవెల్లి శీను, అఖిల్ జిట్ట శ్రీను,వార్డు ప్రజలు పాల్గొన్నారు

# హస్తం గుర్తుకు ఓటెయండి, బలరాం నాయక్ ను గెలిపించండి

**కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం**
**అసెంబ్లీ మెజారిటీ కంటే డబుల్ మెజారిటీ ఇవ్వాలి**
**ద్విచక్ర వాహన ర్యాలీని జయప్రదం చేయండి**
**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు..ధనియాకుల రామారావు,**


మహబూబాబాద్ / గార్ల / మే 10 / అక్షరం న్యూస్ : - ఇండియా కూటమి బలపరిచిన బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ నిర్వహించతలపెట్టిన ద్విచక్ర వాహన ర్యాలీలో కార్యకర్తలు, నాయకులు వందలాదిగా పాల్గొని విజయవంతం చేయాలనీ కాంగ్రెస్ పార్టీ గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు పిలుపునిచ్చారు.. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిపిఐ, సీపీఎం నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ధనియాకుల రామారావు పాల్గొని ప్రసంగిస్తు, గార్ల మండల ప్రజలు చాలా చైతన్యవంతులని, విజ్ఞత తో ఆలోచించి అభివృద్ధి సాధకుడు పోరిక బలరాం నాయక్ హస్తం గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట, హామీని నెరవేర్చే ప్రభుత్వం, పేదల ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తోనే ప్రజల సమస్యలు పరిష్కరించబడుతాయి అన్నారు. రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత భారస ఉండదు అని అన్నారు. మతోన్మాద బీజేపీ కి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, భారస అభ్యర్థులను ఓడించి, అభివృద్ధి సాధకుడు పోరిక బలరాం నాయక్ ను గెలిపించుకోవాలని అన్నారు. శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వం లో సత్యనారాయణ పురం నుండి గార్ల మండల కేంద్రం వరకు నిర్వహించే ద్విచక్ర వాహన ర్యాలీని జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. సమావేశం లో సిపిఐ, సీపీఎం జిల్లా నాయకులు కట్టేబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజార్టీతో గెలిపించాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి



**కాల్వ శ్రీరాంపూర్ పెద్దపెల్లి జిల్లా మే 10 అక్షరం న్యూస్:**
లోక్ సభ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రచారంలో దూసుకుపోతున్నారు మండలంలోని మోట్లపల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం లోని హమాలి రైతులకు ఉపాధి హామీ కూలీలకు పులి ఇంద్రకరణ్ రెడ్డి చేతుల మీదుగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ప్రచారం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రంలో ఒకే ప్రభుత్వం ఉన్నట్లయితే రాష్ట్రం గాని గ్రామాలు గాని అభివృద్ధి పథంలో ముందు వార్తలో ఉంటాయని వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు రాన వీణ శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు రైతులు హమాలి కార్మికులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మతోన్మాదాన్ని గద్దెదించుదాం, ఇండియా కూటమిని గెలిపిద్దాం


సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు... కట్టెభోయిన శ్రీనివాస్




**మహబూబాబాద్ /గార్ల /మే 10/అక్షరం న్యూస్**
మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.అనంతరం సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీనివాస్ పాల్గొని ప్రసంగిస్తు, సిపిఐ బలపరిచిన ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. పది సంవత్సరాలు ఈ దేశం ఏమి అభివృద్ధి చెందలేదని అన్నారు.మతోన్మాద భావజాలంతో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పై చిన్న చూపు చూపిస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదని అన్నారు.తెలంగాణ విభజన హామీలను ఎందుకు అమలు చేయలేదని,బయ్యారం ఉక్కు పరిశ్రమ పై భారస ,బీజేపీ లు ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు.పది సంవత్సరాలు భారస , బీజేపీ పార్టీల నాయకులు ఒకరిమీద ఒకరు ఆరోపణలు చేసుకుంటూ కాలం గడిపారని అన్నారు. ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర బీజేపీ ని ఓడించి, ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకురావడం కొరకు ప్రజలు ముందుకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, కృష్ణమూర్తి,జనార్దన్,వీరన్న,నాగయ్య రమేష్,సక్కు,శివ,నాగారాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు....

## జోరుగా బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం.

**శంకరపట్నం /కరీంనగర్/మే 10(అక్షరం న్యూస్)**
శంకరపట్నం మండలం చింతలపల్లి లో కెసిఆర్ అభివృద్ధి చేసిన పనులను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకులు. బి ఆర్ ఎస్ నాయకుడు 9 ఏళ్ల కెసిఆర్ పాలనలో రాష్ట్ర అభివృద్ధి చెందిన కరపత్రాలను, ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ పల్లె సంజీవరెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగరపు స్వామి, కేతిరెడ్డి శ్రీనివాసరెడ్డి,చింతల శ్రీనివాస్, పల్లె సదాశివరెడ్డి,పల్ల తిరుపతి,పల్లె తిరుపతిరెడ్డి,నిమ్మశెట్టి వీరస్వామి,కేశవేణి సమ్మయ్య, సదయ్య,రమేష్, పోరెడ్డి మల్లారెడ్డి, అల్లెపు రాజయ్య,సమ్మయ్య, శనిగరపు కుమారస్వామి, బోయిన దేవరాజ్, కేశవేణి కుమార్,రాజయ్య, సమ్మయ్య లు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లో వివిధ పార్టీలకు చెందిన పలువురి చేరిక



**కరీంనగర్/చిగురుమామిడి మే 10 (అక్షరం న్యూస్)**
చిగురు మామిడి మండల భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు కూన సంతోష్ తో పాటు, ఇందుర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు కుట్ల చంద్రయ్య, బిజెపి నాయకులు మామిడాల రాజశేఖర్, విష్ణు తదితరులు, మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం ఏసురెడ్డి మృతి



**చొప్పదండి /కరీంనగర్,మే10(అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం ఏసురెడ్డి శుక్రవారం రోజున సాయంత్రం పరమ పదించినారు. గత అయిదు సంవత్సరాలనుండి అనారోగ్యం తో భాధపడుతున్న ఏసురెడ్డి శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. ఏసురెడ్డి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా 1991-1994 మధ్య కాలంలో పదవిని నిర్వహించాడు. తర్వాత 2001 వరకు కాంగ్రెస్ పార్టీలోనే చురుకుగా పని చేశాడు. 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి ని స్థాపించిన తర్వాత అందులో చేరి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్ష పదవిని కూడా చేపట్టాడు. ఏసురెడ్డి యువకునిగా వున్నప్పుడే వాలీబాల్ క్రీడాకారుణిగా పేరు తెచ్చుకున్నాడు. అలాగే మంచి సౌష్టవం కలిగిన ఈయన అప్పుడే ఎక్సర్ సైజ్ లు చేస్తూ మంచి ఫిట్ కలిగి ఉండేవాడు.అయితే ఏసురెడ్డి గత ఏడేనిమిది సంవత్సరాల క్రితం నడుము నరాల కు సంబందించిన ఆపరేషన్ చేయించుకోవటము తో ఆ ఆపరేషన్ తో కొంత అనారోగ్యం కి గురి అయి అప్పటి నుండి అనారోగ్యం గానే వుంటున్నాడు.ఈయన మృతి పట్ల అన్ని పార్టీ ల రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు తమ సంతాపాన్ని తెలియచేసారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏసురెడ్డి కి నివాళులు అర్పించిన ఎంపీ బండి సంజయ్



**చొప్పదండి/ కరీంనగర్, మే 10 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణానికి చెందిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుర్రం ఏసురెడ్డి శుక్రవారం రోజున సాయంత్రం చనిపోగా ఆయన మృతదేహనికి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ చొప్పదండి లోని ఏసురెడ్డి నివాసానికి వచ్చి ఏసురెడ్డి పార్తీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆయన ఆత్మకి శాంతి కలగాలని , అలాగే వారి కుటుంబానికి తన ప్రగాఢ సంతపాన్ని తెలియచేస్తున్నానని తెలిపారు.ఏసురెడ్డి కుమారుడు గుర్రం సమర సింహారెడ్డి భారతీయ జనతా పార్టీ యువమోర్చ జిల్లా కార్యవర్గ సభ్యునిగా భాద్యతలు నిర్వహిస్తున్నాడు. ఎంపీ బండి సంజయ్ వెంట చొప్పదండి మాజీ ఎమ్మెల్యే భోడిగే శోభ, బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, చొప్పదండి బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, రాజన్నల రాజు గుండేటి శివ కుమార్, అనుకారి సాయికృష్ణ, చల్ల అనూష్, చిల్ల శ్రావణ్, జిట్ట కుమార్, అనుకారి సాయికృష్ణ, తాడూరి రామకృష్ణ తదితరులు వున్నారు.

## మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌నుండి కాంగ్రెస్‌లో చేరిక

**మెదక్, బ్యూరో, హత్నూర, మే,10( అక్షర న్యూస్ ):**
సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ పట్టణ మేజర్ గ్రామపంచాయతీ తాజా మాజీ 5 వ వార్డ్ మెంబర్ ఎండి గౌస్ తోపాటు 10 మంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు ఆకర్షించులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న హబీబ్ పాషా హైమద్ సోఫీ సయ్యద్ అలీ చిన్న నసీర్ పాషా తాహెర్ ఎండి అనీఫ్ఫుద్దీన్ వాజిద్ దేవేందర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## వెలిచాల రాజేందర్ రావ్ కి మద్దతుగా చొప్పదండి పట్టణం లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

-కాంగ్రెస్ చొప్పదండి పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో
-పట్టణం లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ శ్రేణులు





**చొప్పదండి/ కరీంనగర్, మే 10 (అక్షరం న్యూస్ )**
కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేంద్ర రావు ను గెలిపించాలని చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈయొక్క ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న ముద్దం తిరుపతి గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కి ఓటు వేసి కాంగ్రెస్ ని గెలిపించమని పట్టణ ప్రజలని కోరామని అన్నారు.ఈ యొక్క ప్రచారం లో చొప్పదండి పట్టణ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎంపీ గా గెలిపిస్తే నిజామాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

-అభివృద్ధి నా ఎజెండా.. ప్రజా సేవకు నేను అంకితం..
-అభివృద్ధి చేయని అసమర్ధుడు అర్వింద్..
-బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్




**నిజామాబాద్ మే 10 (అక్షరం న్యూస్)**
ఎంపీ గా గెలిపిస్తే నిజామాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అభివృద్ధి నా ఎజెండా.. ప్రజాసేవకే అంకితమని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు.నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో మీట్ ది ప్రెస్ నిర్వహించి మాట్లాడుతూ..ఆరు గ్యారంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అ హామీలు మర్చిపోయిందని అన్నారు. హామీలు మరిచిన కాంగ్రెస్ కు ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.అర్వింద్ ముఖ్యం కాదు మోడి ముఖ్యమని అంటున్నారని ఒక్కరోజు కూడా జిల్లా సమస్యలు పార్లమెంటులో ప్రస్తావించలేని వ్యక్తి అరవింద్ అన్నారు.లోకల్ మానిపెస్టో కూడా ఆయనకు లేదని, గత ఎన్నికల్లో అర్వింద్ ఇచ్చిన పసుపు బోర్డు, గల్ఫ్ బోర్డ్, స్కిల్ డెవలప్‌మెంట్, షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడం వంటివేమీ ఆచరణకు నోచుకోలేదన్నారు.ఎంపీ నిదులు ఎవరికిచ్చారో తెలియని పరిస్థితి ఉందని అభివృద్ధి చేయని అసమర్దుడు అర్వింద్ అని మండిపడ్డారు.మోడీ ప్రజలకు చేసింది శూన్యమన్న బాజిరెడ్డి బీఅరెస్ ప్రభుత్వం మూడున్నర లక్షల అప్పు తెచ్చినా అభివృద్ధి చేసిందని వివరించారు.50 లక్షల కోట్ల ఆస్తులు పెంచారన్నారు.నల్లధనం తెచ్చి పేదల ఖాతాల్లో వేస్తానని గొప్పలు చెప్పుకొని ఆశలు నిరాశ చేశారన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు యువతకు ఇస్తామని చెప్పిన మోడీ ఆ మాట మరిచి వంద లక్షల కోట్ల అప్పులు చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారని ధ్వజమెత్తారు. ప్రశ్నించే వారిని మోడీ ప్రభుత్వం జైల్లో పెడుతుందన్నారు. హిందూత్వం పేరిట అరవింద్ ప్రజలను రెచ్చగొట్టడం తప్ప ఐదేళ్లలో చేసింది శూన్యమన్నారు.గెలిస్తే పసుపుబోర్డు గెజిట్ ఆచరణలో నిజమయ్యేలా చూస్తానని గల్ఫ్ ఫాలసీ తీసు కువస్తానని అన్నారు.రైల్వేరంగం అభివృద్ధికి కృషి చేస్తానన్న బాజిరెడ్డి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ తీలుకు వస్తానని స్మార్ట్ సిటీ కోసం కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్సీ కవిత ప్రచారంలో లేకపోవడం బాధాకరమే..లోక్ సభకు పోటీ చేస్తుందని భావించి లిక్కర్ స్కాంలో కావాలని ఇరికించి ఆమెను జైలు పాల్చేశారని ఆరోపించారు. రాజకీయంగా తాను తప్ప ఎవరూ పైకి రావద్దని భావించే వ్యక్తి కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు.ఆయనతో ఒరిగెదేమీ లేదని,ఆయన మూడోస్థానానికి పరిమితమవుతారని చెప్పారు.ఎంఐఎం నేత అసద్ బీజెపి ఏజెంట్ అని ప్రియాంకా గాంధీ చెప్పారని, నిజామాబాదులో ఎంఐఎం బీఅరెస్ కు సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నా బీజెపి కాంగ్రెస్ పార్టీలు ఇద్దరిలో ఎవరైనా గెలువాలి గానీ బీఅరెస్ మాత్రం గెలవద్దని ఆ పార్టీ నేతలు మ్యాచ్ఫిక్సింగ్ తో పనిచేస్తున్నాయన్నారు. రెండు పార్టీలకు ప్రజలు పార్లమెంటు ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెడతారని మెజారిటీ సీట్లు బీఅరెస్ గెలుస్తుందని అన్నారు. కాంగ్రెస్ మైనారిటీలను ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుకుంటుందని అన్నారు. మూడోస్థానంలో ఉన్న కాంగ్రెస్ కు ఓటేస్తే బీజెపి గెలుస్తుందని అందుకే సెక్యులర్ పార్టీ అయిన బీఅరెస్ కు ఓటేయాలని, మైనార్టీల సంక్షేమం కోసం బీఅరెస్ ప్రభుత్వం చాలా చేసిందని, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి నకిలీ సెక్యులర్ అని హెద్దేవా చేశారు. తనను గెలిపిస్తే కేంద్రం మెడలు వంచి భారీగా నిధులు తెచ్చి నిజామాబాద్ ను అభివృద్ధి పథంలో నడుపుతామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి




**నల్లబెల్లిమే 10 (అక్షరం న్యూస్)**
ప్రమాదవశాత్తు వి ద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపూర్ గ్రామంలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు.గ్రామస్తులు. పోలీసుల కథనం ప్రకారం. మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన గుర్రం సునీల్ కుమార్ (32)తన ఇంట్లో శుక్రవారం ఉదయం విద్యుత్ సరఫరా కాకపోవడంతో సంబంధించిన విద్యుత్తు తీగను సరి చేస్తుండగా ఒక తీగ విద్యుత్ పోల్ పై మరో తీగ సునీల్ కుమార్ ఛాతికి తగలడంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు ఈ సంఘటన గమనించిన కుటుంబ సభ్యులు గ్రామస్తులు హుటాహుటిన ములుగు జిల్లా కేంద్రానికి సంబంధించిన ఏరియా ఆసుపత్రికి సునీల్ కుమార్ ను తరలించగా అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుడికి భార్య అనూష ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై రామారావు పేర్కొన్నారు. అనంతరం రంగాపురం గ్రామంలో అలముకున్న విషాదఛాయలు మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన గుర్రం సునీల్ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కన్నీటి పర్యంతమయ్యారు దీంతో గ్రామంలోని విషాద ఛాయలు అలముకున్నాయి. నిరుపేద కుటుంబానికి చెందిన సునీల్ కుమార్ మృతి చెందడంతో ఆ కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయారని ప్రభుత్వం మృతుడు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి'



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 10 : మండలం పరిధిలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి కడియం కావ్య హస్తం గుర్తు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓరుగల్లు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు, వరంగల్ పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాలు మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు, దేశంలో ఇండియా కూటమి భారీ మెజార్టీతో గెలిచి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని వారన్నారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మళ్లీ వస్తే దేశంలో నియంతృత్వమే..!

### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 10(అక్షరం న్యూస్):

బిజెపి పార్టీ మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ఉండదని, నియంతృత్వ పాలన కొనసాగుతుందని దేశంలో బిజెపిని ఓడించాల్సిన పరిస్థితులు ఉన్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ముల్కనూరులో సిపిఐ పార్టీ బలపరిచిన కరీంనగర్ పార్లమెంటు అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కులగనన చేయకుండా నిరాకరిస్తుందని, కులగనన చేస్తే ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు రిజర్వేషన్ల శాతం పెరుగుతుందని అది బిజెపి ప్రభుత్వానికి నచ్చక కులగనన చేపట్టడం లేదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని, హిందుత్వ ఎజెండాతో పనిచేయాలని చూస్తున్నారని విమర్శించారు. పెట్రోల్, డీజిల్, సిలిండర్ ధరలు పెంచి సామాన్యుల నడ్డి విడిచిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడు నిత్యవసర వస్తువుల ధరలు తక్కువగా ఉండేవని గుర్తు చేశారు. ఉపాధి హామీ కూలీలకు డబ్బులు పెంచకుండా, కనీసం బడ్జెట్లో కేటాయింపులు కూడా చేయలేదని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు బిజెపి ప్రభుత్వం కొమ్ముకాస్తుందని, దేశ సంపదను 12 వేల కోట్లు కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం మళ్ళీ వస్తే దేశంలో నియంతృత్వ పాలన మొదలవుతుందని, తద్వారా రాజ్యాంగం ప్రమాదంలో పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు. దేశంలో ఇండియా కూటమిగా ఏర్పడి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని చెప్పారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

## కాంగ్రెస్ కు ఓటు వేస్తే కష్టాల పాలవుతాం...

- **కెసిఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి...**
- **కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అతలాకుతలం..**
- **పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలి...**
- **మాలోత్ కవితను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి...**
- **బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్...**



మహబూబాబాద్/కేసముద్రం/మే10/అక్షరం న్యూస్:-

బిఆర్ఎస్ పరిపాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని,కాంగ్రెస్ పరిపాలనలో రాష్ట్రం అతలాకుతలం అవుతుందని,జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని కేసముద్రం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాటోత్ హరీష్ నాయక్ అన్నారు.శుక్రవారం నాడు మండలంలోని వివిధ గ్రామాలలో జాటోత్ హరీష్ నాయక్ మానుకోట పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి కవిత గెలుపుకై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగితే నేటి కాంగ్రెస్ పాలనలో ప్రజలను అష్ట కష్టాలకు గురిచేస్తున్నారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ,రైతుబంధు,రైతు బీమా వంటి పథకాలను అమలు చేయకుండా నిండా ముంచిందన్నారు. అధికారం కోసం మాయమాటలు చెప్పారే తప్ప రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు.మళ్లీ కాంగ్రెస్కు ఓటు వేస్తే మరో శ్రీలంకను చూసినట్లే అవుతుందని పేర్కొన్నారు.మార్పు కావాలని ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేసి నేడు కష్టాల పాలవుతున్నారని,మరోసారి కాంగ్రెస్కు ఓటు వేస్తే మరిన్ని కష్టాలు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని షష్యశ్యామలం చేసిన బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు...

## దళితుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ..ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ /మే 10 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )

జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు మద్నూర్ కేంద్రంలోని దళిత కాలనీ లో పర్యటించడం జరిగింది. దళితుల వద్ద వారి ఇంటింటింకి వెళ్లి వారి యొక్క సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు దళితులకు భరోసా కల్పిస్తూ మీ అభివృద్ధి కోసం నిత్యం నేను సేవా చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఏ సమస్యలు ఉన్న నేరుగా వచ్చి తెలియజేయండి సమస్యలను పూర్తి స్థాయిగా నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు. అక్కడనే ఉన్నటువంటి దళిత భవనం లో ఒక రాత్రి పూట బస చేయడం జరిగింది. వారితో కలిసి రాత్రి భోజనం చేశారు. కాలనీ వాసులు ఎమ్మెల్యే వద్దకు వచ్చి వారి యొక్క సమస్యలు గత ప్రభుత్వ హయాంలో దళితులకు జరిగినటువంటి అన్యాలను తెలియజేశారు. దళితులకు చాలా ఏండ్ల నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అండదండలు గా ఉన్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దళితులకు ఇందిరమ్మ ఇండ్లు, జీవన విధానం కోసం, పోషణ కొరకు వారికి వ్యవసాయా భూముల పట్టాలు అందించిన విషయాలను తెలియజేశారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో దళితులకు లబ్ధిచేకూర్చాకుండా దళితుల ఓట్లు రాబట్టుకొని అన్నాయం చేశారు తప్ప ఒక కుటుంబానికి ఒక డబుల్ బెడ్రూమ్, సబ్సిడీ లోన్, భూమి ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. దళిత బందు పథకంలో నేరుగా దళితుల వద్ద కమిషన్లు తీస్కొని కొందరికి దళిత బందు నామ మాత్రానికి ఇచ్చిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కాంతారావు దృష్టికి తీసుకోవెళ్లడం జరిగింది . దళితుల అభ్యున్నతి పాటు పడే పార్టీ ఉన్నదంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని తెలియ జేశారు. దళితులు కూడా వర్గ విభేదాలు లేకుండా సోదర భావంతో కాంగ్రెస్ పార్టీకి పూర్తి స్థాయి మద్దతు పలుకుతామని, దళితుల యొక్క హక్కులు, రాజ్యాంగం పిల్లల యొక్క భవిష్యత్తులు మార కుండా కాంగ్రెస్ ఓటుతో కవచం లాగా కాపాడుకుంటామని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలు మే 13 న కాంగ్రెస్ పార్టీ హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి దళితుల యొక్క ఐక్యత భారత దేశాంతటా గర్జించే విధంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతుతో తమ కర్తవ్యాన్ని నిరూపించడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కాంతారావు రావు వద్దకు వచ్చి దళిత మహిళలు ఫోటోలు దిగి మీ సేవాలు మాకు అండదండాలుగా ఉండాలని కోరారు. వారి యొక్క మాటలను తక్షణమే వారికి భరోసా కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ ద్వారా దళిత అభివృద్ధి కొరకు నేను సేవాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మరుసటి రోజు ఉదయం పార్టీ కార్యకర్తలతో కలిసి వాకింగ్ చేసి స్థానిక హోటల్ లో టిఫిన్ చేసి ప్రచారం లో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యే కాంతారావు తో పాటు పార్టీ మండల అధ్యక్షులు దారస్వార్ సాయిలు, మాజీ ఎంపీపీ ప్రజ్ఞ కుమార్, మాజీ జడ్పీటీసి సాహెబ్ రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, సాయి పటేల్, సచిన్ కుమ్మరి, కుషాల్, తైదల్వార్ రాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## సురేష్ షేట్కార్ గెలుపు కోసం ప్రచారంలో రామ్ పటేల్



మద్నూర్ /మే 10 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం పెద్ద శక్కర్గ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రామ్ పటేల్ ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సురేష్ షేట్కార్ గెలుపు కోసం వాడ వాడ కు తిరుగుతూ ఓటర్లను అవగానా కల్పించడం జరుగుతుంది. శుక్రవారం రోజున గ్రామంలో రామ్ పటేల్ స్థానిక నాయకులతో కలిసి పలు వాడలలో, ఉపాధి హామీ పని నిర్వహించే ఊరు చెరువు వద్ద వెళ్లి ఉపాధి హామీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఉచిత కరెంటు, సబ్సిడీ గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత చికత్స, గతంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు చేస్తున్న అభివృద్ధి పనులు, గ్రామ ప్రజలకు తెలియజేసి మే 13 న హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు.

## ఇంటి గుమ్మంలో ముగ్గు ద్వారా ఓటు హక్కు అవగాహన




మద్నూర్ /మే 10 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని పోచమ్మగల్లీలో వడ్డేవార్ ధనశ్రీ ఇంటి ముంగిట్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరుతూ ముగ్గు వేసింది. ఎన్నికలంటే ప్రజాస్వామ్య పండుగ అని ఈ నెల 13వ తేదీన అందరూ తప్పకుండా ఓటు వేయాలని కోరుతూ ఎన్నికల కమీషన్ చిహ్నంతో చక్కటి ముగ్గు వేసింది. ఈ నెల 13వ తేదీ వరకు ప్రతి రోజు ఓటు హక్కు ప్రాధాన్యత తెలుపుతూ ముగ్గు వేసి అవగాహన కల్పిస్తానని చిన్నారి ధనశ్రీ వివరించింది. ధనశ్రీ ముగ్గును చూసి కాలనీ వాసులు అభినందనలు తెలియజేశారు.

## దేవుళ్ల పేరుతో వైషమ్యాలు సృష్టించే బిజెపిని ఓడించాలి

### తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 10(అక్షరం న్యూస్):

భారతదేశంలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ దేశ ప్రజలను విడదీసి లబ్ధి పొందాలని చూస్తుందని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. మండలంలోని కొత్తకొండలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రజలకి ఇచ్చిన వాగ్దానాలు పక్కన పెట్టి దేశ సంపదను కార్పొరేషన్ శక్తులకు దోచిపెట్టి, జీఎస్టీ ద్వారా ప్రజల నుండి వేలకోట్లు పోగు చేసి జీడీపి పెరిగిందని ప్రపంచాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.ప్రభుత్వ రంగాలను ప్రైవేటు పరం చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవశాలు లేకుండా చేసి,ప్రైవేట్ కంపెనీలో కూడా రిజర్వేషన్లు అమలు చేయవలసి ఉండగా ప్రభుత్వం వాటిపై చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ ,బీసీలు నష్టపోయి రోడ్డున పడాల్సిన పరిస్థితి తలెత్తిందని అన్నారు.భారత రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను తొలగించి మనువాద రాజ్యాన్ని స్థాపించాలనే కుట్రలు చేస్తుందని, భాజపా ప్రయత్నాలను అడ్డుకునే ఏకైక లౌకిక పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కులం ,మతం, దేవుళ్ళ పేర్లతో ప్రజలను విభజించి ఓట్లు అడుగుతున్న బిజెపిని ఓడించి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. నిమ్న వర్గాల ప్రజలు సంఘటితమై తన ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తూ, కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ ఉప్పుల కుమారస్వామి ,బుసమల్ల రాజు, గంగారపు రవి,గొర్రె ప్రభాకర్, మాడుగుల కర్ణాకర్, గిరిమల్ల సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు జహిరాబాద్ ఎంపీ గా షేట్కార్ ను కోరుకుంటున్నారు మండల అధ్యక్షులు డి. సాయిలు



మద్నూర్ / మే 10 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహిరాబాద్ సెగ్మెంట్ ఎంపీ గా అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో సురేష్ షేట్కార్ గెలుపు ఖాయం అని మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారస్వార్ సాయిలు (డి. యస్.) తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు ఉపయోగంలోకి రావడం తో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పాలనకు సంతోష వ్యక్త పర్చడం జరుగుతుందని తెలిపారు. గురువారం రోజున మద్నూర్ మండలంలోని చిన్న శక్కర్గ, రాచుర్, పెద్ద ఎక్లరా, ధన్నూర్ గ్రామాలలో వాడ వాడకు ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించి ఓటర్లను అవగాహన కల్పించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డి. యస్. ఆధ్వర్యంలో మండల సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్, మాజీ జడ్పీటీసి సాహెబ్ రావు, రామ్ పటేల్ (శక్కర్గ ), ప్రతి రోజు గ్రామాలకు వెళ్లి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సహాకారం తో గ్రామాలలో ఉన్నటువంటి అన్ని వాడాలకు వెళ్లి ప్రజలకు అవగానా కల్పించి మే 13 వ తేదీన ఓటు హక్కు కలిగిన వారు హస్తం (చెయ్యి ) గుర్తుకు వేయాలని కోరారు. నియోజక వర్గం లో ఎమ్మెల్యే కాంతారావు ద్వారా కేంద్రం నుండి సురేష్ షేట్కార్ నిధులు మంజూరు చేసి మన సమస్యలను తీర్చిదిద్దటం జరుగుతుందని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో ఇప్పుడు బీజేపీ పార్టీ నుండి నిలబడిన బి. బి. పాటిల్ గ్రామాలలో కనీసం ఒక్కసారి కూడా వచ్చి మాట్లాడిన దాకలాలు లేవని తెలిపారు. అలాంటి వ్యక్తికి ఓటు వేయకుండా అభివృద్ధి కోసం, ప్రజా సంక్షేమం, గ్రామ అభివృద్ధి కోసం ఆలోచించే సురేష్ షేట్కార్ కు ఓటు వేసి గ్రామాలు అభివృద్ధి కోసం భాగస్వామ్యం కావాలని కోరారు. అన్ని వర్గాల వారి యొక్క ఆశీర్వాదం తో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. అలాగే రాష్ట్రం తో పాటు మీ యొక్క ఆశీర్వాదం తో హస్తం గుర్తు తో కేంద్రంలో కూడా రాహుల్ గాంధీ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరుగుతుందని తెలిపారు. కేంద్రంలో బీజేపీ 10 సంవత్సరాల పాలనలో ప్రజలు విసుగు చెండటం జరిగిందని తెలిపారు. భారత దేశ ప్రజలు మార్పును కోర్కోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రచార భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డి. యస్. ఆధ్వర్యంలో ఆయా పార్టీల నుండి స్వచ్ఛందంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని తెలిపారు.. ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఆరూరి రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

మల్కపురం శ్రీకాంత్ గౌడ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 10 :

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని బీజేవైఎం రఘునాథపల్లి మండల అధ్యక్షులు మల్కాపురం శ్రీకాంత్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన రఘునాథపల్లిలో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా మల్కాపురం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఇవి దేశానికి సంబంధించిన ఎన్నికలని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అయిన తర్వాత దేశంలో ఒక్క అవినీతి లేకుండా పరిపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా పేదలకు అనేక సంక్షేమ పథకాలు గ్రామంలో జరిగిన అభివృద్ధి సీసీ రోడ్లు, వీధిలైట్లు, ఇంటింటికి మరుగుదొడ్డి, ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ పథకం కింద కుటుంబాలకు సిలిండర్ పోయి ఉచితంగా అందించిన ఘనత నరేంద్ర మోడీదని అన్నారు. అదేవిధంగా గ్రామాల్లో స్మశాన వాటిక, రైతులకు పసల్ బీమా యోజన, ప్రతి పంటకు గిట్టుబాటు ధర అందుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఒక ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏహామీ అమలు చేయలేదని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆఓటు అవినీతికి వేసినట్లేనని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో డి.రాజు, వెంకట్ రెడ్డి, ప్రభాకర్, మహేందర్, మల్లేష్, మహేందర్, రేవంత్, రమేష్, విజయ్, అఖిల్, మధు, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ
- ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు జిల్లా ఎస్పీ: రోహిత్ రాజు



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మే.10 /అక్షరం న్యూస్‌బీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ వరకు నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ నందు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మద్యం, నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో సుమారుగా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఏఎస్పి విక్రాంత్ సింగ్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఆర్.పి.ఎఫ్ ఇన్స్పెక్టర్ రాజు మరియు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీని కలవడం జీవిత కాల అదృష్టం

- దీని ముందు ఏ పదవీ పెద్దది కాదు
- బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్



హనుమకొండ/భీమదేవరపల్లి/మే 10(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ బుధవారం రోజున వేములవాడ లో జరిగిన బీజేపీ పార్టీ సమావేశం లో భారతదేశ ప్రధాని మోడీ ని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీకి సాదర స్వాగతం పలికారు. పైడిపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ బీజేపీ కార్యకర్త గా, నా కళ నిజం అయిందని, ఒక సామాన్య కార్యకర్తకి దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని కలిసే అవకాశం రావడం, ఒక భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమవుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశము నా జీవితంలో వస్తుందా అని, ఇంత అద్భుతమైన అవకాశాన్ని కల్పించిన మా నాయకుడు బండి సంజయ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రాణం ఉన్నంతవరకు బిజెపిలో కొనసాగుతానని, పార్టీ అభ్యున్నతికి కృషి చేస్తానని పృథ్వీరాజ్ అన్నారు.

## ఫైటర్ కి చీటర్స్ కు మధ్య పోటీ

- ప్రజలు బూటకపు మాటలు నమ్మరు
- కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట మే 10 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండల కిషన్ మోర్చా అధ్యక్షుడు ఓ ప్రకటనలో తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులకు డిసెంబర్ 9న రెండు లక్షల రుణమాఫీని.ఎకరాకు రైతు బంధు15వేలు.పెట్టుబడి సాయం 12 వేలు అందిస్తామని మాయ మాటలు చెప్పి మాట మార్చి 100 రోజులలో 6 గ్యారంటీలను అమలు చేయడం చేతగాక గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వలె,ఈ ప్రభుత్వానికి కూడా ఇచ్చిన హామీలను అమలు చేసే సత్తా లేదని నిరూపించుకుంటూ మళ్లీ రాష్ట్ర ప్రజలను మోసం చేయడానికి పార్లమెంట్ మరియు రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటమి భయంతో ఓట్లను దండుకోవాలని ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని బూటకపు మాయ మాటలతో మోసం చేయడానికి,మభ్యపెట్టడాని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు.తెలంగాణ ప్రజలు నష్టనైన భరిస్తారేమో కానీ బూటకపు మాయ మాటలను భరించారు. ప్రజలు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి పట్టించిన గతిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందన్నారు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు, తమ ఓటు హక్కుతో బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటకు మతి లేదు అధికారానికి అతి గతి లేదు అన్నట్టుగా ఈ పాలన కొనసాగుతుంది.కాబట్టి బి ఆర్ ఎస్ కు ఓటు వేస్తే ఆ ఓటు వృధా అవుతుంది కనుక దేశంలో గెలిచే మోడీకి ప్రజలందరూ కమలం గుర్తుపై ఓటు వేసి కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ఓటుతో ఆశీర్వదించి గెలిపించాలని కోరారు..

## వైభవంగా మహాత్మ బసవేశ్వర జయంతి



మద్నూర్ /మే 10 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మండలం మద్నూర్ కేంద్రంలో శుక్రవారం రోజున అక్షర తృతీయ మహాత్మ బసవేశ్వర జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. పాత బస్టాండ్ వద్ద బసవేశ్వర విగ్రహం వద్ద లింగాయత్ సమాజ్ సభ్యులు ప్రత్యేక పూజలు చేపట్టారు. అన్ని వర్గాల అభ్యున్నతికి బసవేశ్వర మహారాజ్ కృషి చేయడం జరిగిందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్టు శివాజీ అప్ప, శంకరప్ప, శివప్ప, శివదాస్, హన్మంత్ అప్ప, సంతోష్ అప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ముప్పై సంవత్సరాలుగా మచ్చ లేని నాయకునిగా ఉన్నా-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



వెల్గటూర్/జగిత్యాల/అక్షరం న్యూస్:–వెల్గటూర్ మండల కేంద్రం లో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బి ఆర్ ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అంటే కేసీఆర్ కేసీఆర్ అంటే తెలంగాణ తెలంగాణ తెచ్చింది కేసీఆర్, పది సంవత్సరాల కాలంలో ప్రపంచ పటంలో తెలంగాణను చూపించింది కేసీఆర్ అని, కాంగ్రెస్ పార్టీ సాధ్యం కానీ హామీలిచ్చి ప్రజల మోసం చేసిందని ,కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలతో గద్దె నెక్కిందని మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మొదటికే మోసం వస్తుందని,మళ్ళీ నాకు ధర్మపురి నియోజకవర్గంలో పని చేసే అవకాశం వచ్చింది దాన్ని మీరు సద్వినియోగం చేసుకుని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు,అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తు కు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ వసంత,బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంచందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్,పత్తిపాక వెంకటేష్ ,పట్టణ అధ్యక్షులు రంగు తిరుపతి నాయకులుగా సత్యం , మనీష్,నరసయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలి : కాశిగారి యాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : బీఆర్ ఎస్ పార్టీని పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ ఎస్ పార్టీ నాయకులు కాశిగారి యాదగిరి అన్నారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశాలిపురంలో బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యంజాల మహేష్ రాజ్, సీతారాం మహిపాల్, మన్న వెంకటేష్, సంకూరి జయప్రకాష, సంకూరి శ్రీకాంత్, రాము యాదవ్, ఎల్లప్ప, రచ్చ యాదగిరి, బసప్ప, ఎంపీ రమేష్, గుర్రం బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.


## వివాహ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ / మే 10 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )

మద్నూర్ మండలం తడి హిప్పరగా మాజీ సర్పంచ్ ప్రకాష్ గైక్వాడ్ కుమారుడు పెళ్లి కార్యక్రమం లో జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు పాల్గొన్నారు. గైక్వాడ్ బందు పెళ్లి కార్యక్రమం దెగ్లూరు లోని సిద్దేశ్వరా ఫంక్షన్ హాల్ లో ఏర్పార్చిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కాంతారావు, జహీరాబాద్ ఎన్నికల కోఆర్డినేటర్ సాయి పటేల్ వివాహ కార్యక్రమం లో పాల్గొని నూతన వధువు వరుడు కార్తీక్ కుమార్ – ప్రతిక్ష కు ఆశీర్వాదలు అందించి పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వివాహ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే కాంతారావు , సాయి పటేల్ కు తడి హిప్పరగా మాజీ సర్పంచ్ ప్రకాష్ గైక్వాడ్ శాలువా తో సన్మానం చేసి స్వాగతం పలుకడం జరిగింది. వివాహ కార్యక్రమానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే వారితో మాట్లాడటం జరిగింది. వివాహ కార్యక్రమానికి వచ్చిన వారికి ప్రకాష్ గైక్వాడ్ కుటుంబ సభ్యులు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు.

## ఏడవ వార్డులో బీఆర్ ఎస్ తరపున ప్రచారం చేసిన కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : బీఆర్ ఎస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించడం ఖాయమని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ ఏడవ వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఏడవ డివిజన్‌లోని పీ అండ్ టీ కాలనీ, నర్సారెడ్డి కాలనీలలో కార్పొరేటర్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రజలు చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, జేబీ అబ్దుల్ హాఫీజ్ ఖాన్, నదీమ్, సావిత్రి, రాజు, మస్తాన్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపిని ఓడించాలి

**కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ మౌలానా**



హనుమకొండ/భీమదేవరపల్లి/ మే 10(అక్షరం న్యూస్):

దేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టే బిజెపిని ఓడించాలని కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల మైనార్టీసెల అధ్యక్షులు షేక్ మౌలానా అన్నారు. మండలంలోని ముల్కనూరులో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న బిజెపి చేసిన అభివృద్ధి ఏమీ లేదని, హిందూ, ముస్లిం వైషమ్యాలు రెచ్చగొట్టి ఓట్లు వేయించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. పేద ప్రజలకు సంక్షేమ పథకాలపై సబ్సిడీ ఎత్తివేసి, కార్పొరేట్ సంస్థలకు మాత్రం లక్షల కోట్లు అప్పులు మాఫీ చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు చిత్తశుద్ధితో ఉన్నారని, కుల, మతాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పార్టీ అభ్యర్థి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ వలి, రాంనగర్ గ్రామ శాఖ అధ్యక్షులు సయ్యద్ భాష, షేక్ యాకుబ్, షేక్ అలీ, షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన ముదిరాజులు



ముదిరాజులకు మత్స్యకారులకు చిచ్చు పుట్టించిన బిఆర్ఎస్


రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మే 10 (అక్షరం న్యూస్) గంభీరావుపేట మండల కేంద్రంలో కరీంనగర్ పార్లమెంటు కో – ఇంచార్జి కొండూరు గాంధీ బాపు ఆధ్వర్యంలో ముదిరాజులు ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపడానికి ముదిరాజుల సమక్షంలో మాట్లాడుతూ..ముదిరాజులు ఏకదాటిపై వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేంద్రరావును గెలిపించడానికి కంకణం కట్టుకున్న ముదిరాజులకు కృతజ్ఞతలు తెలిపారు, రానున్న రోజుల్లో అన్ని కులాలతోపాటు ముదిరాజులను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తోడ్పడుతుందని, గత ప్రభుత్వం ముదిరాజులకు మత్స్యకారులకు చిచ్చు పెట్టిందని గుర్తు చేశారు అనంతరం కొండూరు గాంధీ బాపు ను సంఘ సభ్యులు సన్మానించారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజలు ఓటు హక్కును సద్వినియోగించుకోవాలి : తస్లీమా బేగం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : ప్రజలు ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని డివిజన్ అధ్యక్షులు తస్లీమా బేగం అన్నారు. బండ్లగూడ జాగర్ లోని 7వ వార్డ్ నర్సారెడ్డిలో ప్రచారంలో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కాలనీలోని డివిజన్లోని ప్రజలకు నమూనా బ్యాలెట్ చూయించి ఓటు వేసే విధానాన్ని తెలియజేశారు. ఓటు వేసేటప్పుడు ఎలాంటి తప్పులు జరగకుండా అవకతవకలు జరగకుండా సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రతి ఇంటిలో వ్యక్తులు తమ ఓటు హక్కును వినియోగించుకొని అత్యధిక శాతం పోలింగ్ అయ్యే విధంగా చూడాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో యాసీన్, ఇతర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయంలో ఓటు హక్కుపై అవగాహన




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకోవాలని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం పార్లమెంట్ ఎలక్షన్ – 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ అనే థీమ్‌తో నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ సిటిజన్స్ తప్పక ఓటు హక్కును వినియోగించుకొని, ప్రతీ ఒక్కరూ ఓటును వినియోగించుకునేలా ఇతరులకు అవగాహన కల్పించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా అందరిచే ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.

## ఓటు అనే ఆయుధంతో నచ్చిన నాయకున్ని ఎన్నుకోవాలి : శరత్‌చంద్ర



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : ఓటు అనే ఆయుధంతో మనకు నచ్చిన నాయకున్ని ఎన్నుకోవచ్చుని సిస్టమేటిక్ వోటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ కార్యక్రమం నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం అత్తాపూర్ లక్ష్మి నగర్ పార్క్‌లో గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారికి ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ అందరూ తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోబాలకు, ఒత్తిడులకు గురికాకుండా ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ మధు, సహదేవ్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, హరినాథ్, యోగ మాస్టర్ సుధాకర్, ప్రొఫెసర్ కనకయ్య, మహేందర్, లక్ష్మీ నగర్ కాలనీ ప్రెసిడెంట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ కు భారీ షాక్...



కాంగ్రెస్ పార్టీలో చేరిన సర్పంచ్, ఎంపీటీసీలు

హనుమకొండ/భీమదేవరపల్లి/మే 10(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో బి ఆర్ ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని ముల్కనూర్ 1 ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్, రంగయ్యపల్లి ఎంపీటీసీ సట్ల రఘుపతి, ధర్మారం సర్పంచ్ రజిత శ్రీను శుక్రవారం రోజున హుస్నాబాద్ పట్టణంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చిదురాల స్వరూప, మాజీ ఎంపీపీ బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చిదురాల సురేష్ తదితరులు ఉన్నారు.

## జన నేత రామకృష్ణ రెడ్డికి జన నీరాజనం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి 72వ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రామకృష్ణ రెడ్డి సంపూర్ణ ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాని ఎమ్మెల్యే తెలిపారు. రామకృష్ణారెడ్డికి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు స్థానికులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ఖాయం : ధనుంజయ, సామ ఇంద్రపాల్‌రెడ్డిలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ :

ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనను కోరుకుంటున్నారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనుంజయ, డివిజన్ కో ఆర్డినేటర్ సామ ఇంద్రపాల్ రెడ్డిలు అన్నారు. శుక్రవారం దుర్గానగర్ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా కాంగ్రెస్ కాన్వాస్ విత్ మైలార్దెవపల్లి కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ ధనుంజయ, కాంగ్రెస్ లీడర్స్ జీవన్ గౌడ్ మనోజ్ అండ్ ఒథర్స్ లు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతారని వారికి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు.

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి : కౌన్సిలర్ జీ.శివారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ 5 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ జీ.శివారెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దుర్గేష్ యాదవ్, ఆర్.యాదగిరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ...



ఖమ్మం/ తల్లాడ మే 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ప్రమాదవశాత్తు మున్నేరు హైవే పిల్లర్ గుంతలో పడి మృతి చెందిన ముగ్గురు పిల్లల కుటుంబ సభ్యులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. నగరంలోని రామ చంద్రయ్య నగర్ లో నివాసముంటున్న వారి ఇళ్లకు వెళ్లి మృతదేహాలకు నివాళులు అర్పించారు. ఘటన తనను తీవ్రంగా కలచి వేసిందని బాధపడ్డారు. బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలి : కౌన్సిలర్ ఉషారాణి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఫ్రైడే వీక్లీ కూరగాయల మార్కెట్ లో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డికి మద్దతుగా కౌన్సిలర్ ఉషారాణి ప్రచారం చేశారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు కూరగాయల మార్కెట్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా ఐదు గ్యారంటీలు ఇప్పటికే అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఓటర్లను ఆమె కోరారు.

## శాంతి నిలయంలో ఘనంగా ఆవునూరి మాధవి జన్మదిన వేడుకలు..





ఖమ్మం/ వైరా మే 10 (అక్షరంన్యూస్)

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల శరణాలయం

శాంతి నిలయం నందు మధిర వాస్తవ్యులు, దుబాయ్ లో ఉంటున్న ఆవునూరి రాజేంద్రప్రసాద్ సతీమణి ఆవునూరి మాధవి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం శాంతి నిలయంలోని అనాథ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. వారి కుమారుడు ఆవునూరి వేధ రుత్వక్ శాంతి నిలయానికి 15000 రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ దుబాయ్ లో ఉంటున్న ఆవునూరి మాధవి తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న ధివ్యంగులకు చేయుత అందించాలని కోరారు. శాంతి నిలయంలో నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు గుడిమెట్ల వెంకట రోహన్, శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం...

- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికిని కోల్పోయింది...
- పార్లమెంట్ ఎన్నికలలో సత్తా చాటనున్న కాంగ్రెస్...
- ఎమ్మెల్యే మురళి నాయక్...



మహబూబాబాద్/కేసముద్రం/మే 10/అక్షరం న్యూస్:-

కాంగ్రెస్ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మానుకోట శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శుక్రవారం నాడు మండలంలోని వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మానుకోట ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు కృషి చేస్తున్నామని,కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ప్రజలు కాంగ్రెస్కు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలపై జీఎస్టీ భారం మోపి పేద ప్రజలపై వివక్షత చూపిస్తూ దేశాన్ని దోచుకున్న వాళ్లపై ప్రేమ కనబరుస్తుందని ఆరోపించారు.బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చదువుకున్న యువతకు ఉద్యోగాల కల్పన జరుగుతుందని తెలిపారు.మహిళలకు రైతుల అభ్యున్నతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోని అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ జెండా గరీబోళ్లకు అండ అని అన్నారు.రాష్ట్రంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని తెలిపారు.కాలేశ్వరం ప్రాజెక్టులంటూ లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దండుకున్నారని విమర్శించారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని వారి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ఎద్దేవా చేశారు.తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు నమ్మి నిరూపించారని మరోసారి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తచాటి కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాబోతున్నారని తెలిపారు. మానుకోట కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక భారీ మెరాటితో గెలిపించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దశ్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంట సంజీవరెడ్డి,బండారు వెంకన్న,మేకల వీరన్న,తరాల వీరేశ్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# లోక్సభ ఎన్నికల నిర్వహణ కోసం పటిష్టమైన బందోబస్తు...

## పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం/తల్లాడ మే 10 (అక్షరంన్యూస్)

శాంతియుత వాతావరణంలో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోకసభ ఎన్నికల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బందోబస్తు ఏర్పాట్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్.. తదితర ఎన్నికల విధులపై సిబ్బందికి పోలీస్ కమిషనర్ దిశా నిర్దేశం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉండటంతో సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విధి విధానాలపై పోలీస్ సిబ్బందితో వీడియో కన్ఫరెన్స్ ద్వారా వివరించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికల్లో తమకు కేటాయించిన విధులను సిబ్బంది సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.రెండు రోజుల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా వుండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రలోభాలకు సంబంధించిన ఏమైనా సంఘటనలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని రూట్ మొబైల్ పార్టీలు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అప్రమత్తంగా వుండాలని, ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే స్పందించి పరిష్కారించాలని సూచించారు.పోలింగ్ రోజు ఓటర్లు క్యూ లైనులో వుండేలా చూసుకోవాలని, నిషేధిత వస్తువులు పోలింగ్ బూత్ లోనికి తీసుకెళ్లకుండా, మర్యాదగా నడుచూకోవాలని సూచించారు. ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, ఎన్నికల విధి విధానాలు, నియమ నిబంధనలు, సంబంధిత చట్టాలు తదితర అంశాలపై పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిస్థాయిలో ముగిసే వరకు పోలీస్ అధికారులు, సిబ్బంది కేటాయించిన ప్రాంతాల నుండి వెళ్లకుండా వుండాలన్నారు.సమావేశంలో ఆడిషనల్ డీసీపీ లా%a%ఆర్డర్ ప్రసాద్ రావు, ఆడిషనల్ డీసీపీ నరేష్ కుమార్,ఏఎస్పీ అవినాష్ కుమార్,ఏసీపీ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపే లక్ష్యంగా మిత్రపక్షాల ఆధ్వర్యంలో భద్రాచల పట్టణ కేంద్రంలో బైక్ ర్యాలీ..

- కాంగ్రెస్ పార్టీ జెండాను ఊపి ర్యాలీని ప్రారంభించిన భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు..
- బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎన్.ఎస్.యు.ఐ,ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, ఎలక్ట్రిషన్ యూనియన్ నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 10/ అక్షరం న్యూస్ : పట్టణ కేంద్రంలో సిపిఎం, సిపిఐ పార్టీలు బలపరుస్తున్న మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని కోరుకుంటూ 500 బైక్ లతో పట్టణంలోనీ ప్రతి కాలనీలో ర్యాలీని నిర్వహించడం జరిగింది.మాజీ గ్రంథాలయ చైర్మన్ భోగాల శ్రీనివాస్ రెడ్డి నేత్రంతోల్లో జరుగుతున్నటువంటి ఈ బైక్ ర్యాలీని భద్రాచల శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ జెండాను ఊపి ప్రారంభించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీలో ఎన్.ఎస్.యు.ఐ, ఎస్సీ సెల్,ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, ఎలక్ట్రిషన్ యూనియన్ ల ఆధ్వర్యంలో యువత భారీ సంఖ్యలో పాల్గొని, బలరాం నాయక్ గెలుపు, భద్రాచలం అభివృద్ధికి మలుపు, చదువుకున్నావు యువతకు ఉద్యోగ అవకాశాలు రావాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అనే నినాదంతో భద్రాచలం పురవీధులలో నినాదాలు చేస్తూ, పట్టణంలోని ప్రతి ప్రాంతంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ యొక్క బైక్ ర్యాలీలో టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ నున్నే రామకృష్ణ, తోటకూర రవిశంకర్, భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, సిపిఎం నాయకులు వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండశెట్టి కృష్ణమూర్తి,అరికెల తిరుపతిరావు, రత్నం రమాకాంత్ ,తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, బంబోతుల రాజీవ్,ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు రాసముల రాము,తాంద్ర నరసింహారావు, నర్రా రాము,నాగేంద్ర, రాగం సుధాకర్, గండేపల్లి హనుమంతరావు, దుద్దుకూరు సాయిబాబా,యూత్ నాయకులు గాడీ విజయ్,ఆకుల వెంకటరమణ, భాను, మహిళా కాంగ్రెస్ నాయకులు రూపా దేవి తదితరులు పాల్గొన్నారు.

## ఐ టి డి ఏ లో ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /మే 10/ అక్షరం న్యూస్ : సృష్టిలో అమ్మను మించిన దైవము ఏదీ లేదని ప్రేమను పంచాలన్న దండించాలన్న దగ్గర తీసుకోవాలన్న తల్లికి మాత్రమే దయ గుణం కలిగి ఉంటుందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ అన్నారు.శుక్రవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐటీడీఏ కార్యాలయంలో వివిధ విభాగాలలో పని చేసే మహిళా ఉద్యోగులు ఏర్పాటుచేసిన కార్యక్రమములో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముందుగా మహిళలందరికీ అంతర్జాతీయ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, తల్లి ఒడి అనేది వెలకట్టలేనిదని, తండ్రి సంపాదిస్తే తల్లి అనేది ప్రేమను పంచుతుందని మనకు ఏమి కావాలన్నా తల్లిని తప్ప తండ్రిని అడగమని ఏ కార్యం ప్రారంభించిన ముందుగా తల్లి దీవెనలు తీసుకుంటామని మనకు దెబ్బలు తగిలిన ఏ ఆపద వచ్చిన ముందుగా తలుచుకునేది తల్లిని మాత్రమే అని ఆయన అన్నారు. మనకు జన్మనిచ్చిన తల్లిని మన కొరకు ప్రయోజకులు కావడానికి ఎంత కష్టపడిందో ఆమె బతికున్నంత వరకు బాగా చూసు కున్నప్పుడ్డే మన జన్మకు సార్ధకత లభిస్తుందని ఆయన అన్నారు.

అనంతరం అంతర్జాతీయ మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళల సమక్షంలో కేకులు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ , డిడి ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీల బాయ్, సంధ్య, సులోచన ,మాధవి, వివిధ విభాగాలకు చెందిన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించండి..



- మాలోత్ కవిత గెలుపు మహబూబాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి మలుపు.
- శాంతినగర్ కాలనీలో ఇంటింటికి ప్రచారం నిర్వహించిన రావులపల్లి

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 10/ అక్షరం న్యూస్ : 13వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాద్ పార్లమెంటు స్థానానికి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీమతి మాలోత్ కవిత గెలుపును కోరుతూ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం శాంతినగర్ కాలనీలో 148 149 బూతులలో విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రావులపల్లి రాంప్రసాద్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా గులాబీ జెండాకు పట్టణ కట్టాలని కోరారు. మాలోత్ కవిత గెలుపు ద్వారానే పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చెందిందని అన్నారు..ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులుఆకోజు సునీల్ కుమార్.పడిసిరి శ్రీనివాస్. కాపుల సూరిబాబు. పట్టాభి. నర్సింహులు. సీతామహాలక్ష్మి. రమాదేవి. శివ. అప్పారావు. దానియేలు ప్రదీప్. నర్సమ్మ . పూజల లక్ష్మి తదితరులు ఉన్నారు

## కార్పెంటర్ కుటుంబానికి ఆర్థిక సహాయం



తోటి కార్మికుడికి అండగా నిలిచిన శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /మే 10/ అక్షరం న్యూస్ : పట్టణంలోని రెవెన్యూ కాలనీలో నివాసముంటున్న కార్పెంటర్ కార్మికుడైన ఎడారి బాబురావు అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లేందుకు ఆర్థిక సోమత లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో భద్రాచలం శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ నాయకులు విషయం తెలుసుకొని బాబురావు వైద్య ఖర్చుల నిమిత్తం 5900 ఆర్థిక సహాయాన్ని అధ్యక్షులు మధుసూదనాచారి చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి అప్పారి రాము మాట్లాడుతూ బాబురావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ లో ఏ ఏ కార్మికుడికి ఇబ్బంది కలిగిన తోటి కార్మికులందరూ అండగా నిలుస్తున్నారని అన్నారు. బాబురావు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని తెలియగానే స్పందించి ఆర్థిక సాయం చేసిన తోటి కార్మికులందరికీ విప్లవ అభినందనలు తెలియజేశారు. శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పెంటర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాడటమే కాక తోటి కార్మికులకి ఒకరికి ఒకరుగా అండగా నిలిచేందుకు యూనియన్ కృషి చేస్తుందని స్పష్టం చేశారు. యూనియన్ లో ప్రతి సభ్యుడు వెల్ఫేర్ బోర్డు ఇన్సూరెన్స్ రాయపించుకోవాలని కోరారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అను గోజు నరసింహాచారి మాట్లాడుతూ ప్రతి కార్పెంటర్ సభ్యుడు సభ్యత్వం తీసుకోవాలని అలాగే బాబురావు త్వరగా కోలుకోవాలని బాబురావు కుటుంబానికి కార్పెంటర్ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలా సత్యనారాయణ కోశాధికారి కడార్ల రాము కమిటీ నెంబర్ ఎస్కే షరీఫ్ కాకరపర్తి త్రిమూర్తులు తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

## బలరాం గెలుపు కోరుతూ టిడిపి విస్తృత ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ మే 10/ అక్షరం న్యూస్ : మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య తో కలిసి శుక్రవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం శాంతినగర్ కాలనీలో విస్తృత ప్రచారం చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... భద్రాచలం అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాధ్యమవుతుందని భావించి రాష్ట్ర మంత్రి తుమ్మల, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్యగారిపై ఉన్న నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి టిడిపి స్థానిక మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో తెలుగుదేశం పార్టీ మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొడాలి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎస్కె అజీమ్, కంభంపాటి సురేష్ కుమార్, కుంచాల రాజా రామ్, తాళ్లూరి చిట్టిబాబు, కూడా చంటి అబినేని శ్రీనివాసరావు, రావులపల్లి మాధవరావు, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల పార్లమెంట్‌లో బీఆర్ ఎస్ గెలుపు ఖాయం : రఘు యాదవ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మైలార్‌దేవ్‌పల్లి యూత్ అధ్యక్షుడు రఘు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడున్న ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. చేవెళ్లలో మూడోసారి బీఆర్ఎస్ జెండాను ఎగరేస్తామని అన్నారు. బడుగు బలహీనలా వర్గాల చెందిన వ్యక్తి బిసి అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ బీసీల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు.కారు గుర్తుకు ఓటేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ద్వారానే యాదవ కురుమలకు గుర్తింపు, రఘురాం రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలి .,

- డిసిసిబి డైరెక్టర్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు
- మేకల మల్లిబాబు యాదవ్, మొగిలి అప్పారావు



ఖమ్మం/తల్లాడ మే 10 (అక్షరంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ ద్వారానే కురుమ యాదవులకు గుర్తింపు వచ్చిందని, కురుమ యాదవులు ఏకత్రాటిపై కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలకాలని, హస్తం గుర్తుకి ఓటేసి గ్రామ సహాయం రఘురాంరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు ఈరోజు ఎర్రుపాలెం మండల కేంద్రంలో మొగిలి అప్పారావు అధ్యక్షతన జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి గొర్రెలు ఇస్తానని, పట్టణ ప్రాంతాలలోని కురుమ యాదవులకు పాడి గేదెలు ఇస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కెసిఆర్ కేంద్రం నుంచి వచ్చిన ఎన్సీడీసీ నిధులను గొర్రెల పంపిణీ పథకమని మళ్లించి తెలంగాణలో 50 లక్షల మంది ఉన్న కురుమ యాదవులకు దేవుని ప్రసాదం లాగా కేవలం మూడు లక్షల మందికి ఇచ్చి చేతులు కలుపుకొని నమ్మకద్రోహం చేశాడని విమర్శించారు. కురుమ యాదవుల్ని గొర్రెల సంఘాలుగా గుర్తించింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, ఫెడరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యాలయాన్ని ఏర్పాటు చేసింది,, ఎన్సిడిసి ద్వారా రుణాలు ఇప్పించింది, మన ఖమ్మం జిల్లాలో ఆరు కోట్ల రూపాయలు ఎలాంటి దళారీ వ్యవస్థ ప్రమేయం లేకుండా మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, జీవో నెంబర్ 559 1016 జీవోల ద్వారా చెరువు శిఖం భూములు లోతట్టు ప్రాంతాలు గొర్రెల మేత కొరకు అప్పగించాలని, ప్రతి గొర్రెకు బీమా సౌకర్యం కల్పించింది, ప్రమాదవశాత్తు చనిపోయిన లక్ష రూపాయలు ఎక్స్గ్రేషియా ఇప్పించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. దేశంలో మళ్ళీ కాంగ్రెస్ పార్టీ గెలవబోతోందని, మన అందరివాడు పొంగులేటి శీనన్న వియ్యంకుడు, సౌమ్యుడు రఘురాం రెడ్డిని గెలిపించుకుంటే మళ్లీ కేంద్రం నుండి నిధులు తెప్పించుకోవచ్చని, ఎన్.ఎల్.ఎమ్ లాంటి స్కీములకు కురుమ యాదవులకు ఎలాంటి బ్యాంకు గ్యారంటీ లేకుండా నిధులు తెప్పించే ఏర్పాటు చేయవచ్చని మల్లిబాబు యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాగదాని శంకర్రావు, నన్నెపోయిన నాగరాజు, దాసరిమల్లయ్య మట్టు కృష్ణ,పోతుమర్రి నాగేశ్వరరావు దాసరి రమేష్,కేత బోయిన నాగేశ్వరరావు మార్త భద్రయ్య, బండారు యాదాద్రి దుద్దుకూరు తిరుపతిరావు, బుర్ర నారాయణ ఆర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ ఎస్‌తోనే అభివృద్ధి : కాశిగారి యాదగిరి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే10 / అక్షరం న్యూస్ : బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ను గెలిపించాలని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మైలార్ దేవ్ పల్లి మార్కండేయ ట్రస్ట్ చైర్మన్ కాశి గారి యాదగిరి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ హయాంలో నే చేవెళ్ల పార్లమెంట్ అన్ని విధాలా అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆసరా పింఛన్ రూ.2016, పేదింటి ఆడబిడ్డకు కల్యాణలక్ష్మి, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు అందించామని గుర్తుచేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## భైరవునిపల్లి నుంచి పలు కుటుంబాలు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక..

ఖమ్మం/ తల్లాడ మే 10 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి: మండలంలోని భైరవునిపల్లికి చెందిన విపక్ష పార్టీ నుంచి పలు కుటుంబాల వారు కాంగ్రెస్ లో చేరారు. ఖమ్మంలో వీరికి కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ.. కాంగ్రెస్లో చేరిన వారందరికీ అండగా ఉంటామని అభయం ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా.. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే అత్యధికంగా అమలు చేస్తున్నామని, కోడ్ ముగిశాక మిగిలిన అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

**కాంగ్రెస్ లో చేరిన వారిలో..:**

పోలంపల్లి నవీన్, భరత్, పెద్దపాక అర్జున్, చంద్రకాని మధు, లింగ బోయిన నరసయ్య, పెద్దపాక రాము, బద్రి, నరేష్, మాతంగి మల్లయ్య, చట్టా మలేదు తదితరులు ఉన్నారు.



## బ్యాటర్లకు దడ పుట్టించిన కావేరప్ప

హైదరాబాద్,మే10అక్షరం న్యూస్





రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై పంజాబ్ కింగ్స్ వారి ఫాస్ట్ బౌలర్ వి.కావేరప్ప అరంగేట్రం చేసింది. తొలి మ్యాచ్‌లోనే కావరప్ప తనదైన ముద్ర వేశాడు. అతను మంచి లైన్ లెంగ్త్‌లో బౌలింగ్ చేస్తూ 2 వికెట్లు తీశాడు. ఫాఫ్ డు ప్లెసిస్, విల్ జాక్వెస్ లాంటి బ్యాట్స్‌మెన్‌ల వికెట్లు పడగొట్టాడు. వి.కవరప్ప 4 ఓవర్లు బౌలింగ్ చేసి 36 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు.పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌ల తర్వాత 25 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ విద్వాత్ కవేరప్పను తమ జట్టులో చేర్చుకుంది. కెప్టెన్ సామ్ కుర్రాన్ తొలి ఓవర్ కవరప్పకు అప్పగించాడు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని బౌలింగ్ చేయడమే కాదు. బెంగళూరు కీలక బ్యాట్స్‌మెన్‌లను కూడా ఇబ్బంది పెట్టాడు. అయితే అతని బౌలింగ్‌లో క్యాచ్‌లు కూడా మిస్ అయ్యాయి. ఇది జరగకపోయి ఉంటే అరంగేట్రం మ్యాచ్‌లోనే వికెట్లు తీయగలిగేవాడు. విరాట్ కోహ్లి తన తొలి ఓవర్‌లోనే క్యాచ్ మిస్ చేశారు. లేకుంటే కవరప్ప ఆరంభంలోనే కోహ్లీపై వేటు వేసి ఉండేవాడు. పంజాబ్‌కు చెందిన ఏకైక విజయవంతమైన బౌలర్ కావరప్ప. అతడికితోడు కెప్టెన్ సామ్ కుర్రాన్ ఒక వికెట్ తీశాడు. మిగిలిన బౌలర్లలో ఎవరూ వికెట్లు తీయలేకపోయారు. దీంతో బెంగళూరు జట్టు భారీ స్కోరును అందుకోగలిగింది. విరాట్ కోహ్లీ 92 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీ 7 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. విద్వత్ కావరప్ప కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్లేయర్. అతడికి 25 ఏళ్లు. విద్వత్ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్. అతను తన సొంత రాష్ట్రం కర్ణాటక తరపున దేశవాళీ క్రికెట్ ఆడతాడు. ఇది కాకుండా, అతను హుబ్లీ టైగర్, రెస్ట్ ఆఫ్ ఇండియా, సౌత్ జోన్ కోసం కూడా ఆడతాడు. 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 80 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ బౌలింగ్ ఫిగర్ 53 పరుగులకు 7 వికెట్లు. ఈ ప్రదర్శన చూసిన పంజాబ్ అతడిని తమ జట్టులోకి తీసుకుంది. అదే సమయంలో, అతను 18 లిస్ట్-ఎ మ్యాచ్‌లలో 38 వికెట్లు తీశాడు. ఇది కాకుండా 13 టీ20 మ్యాచుల్లో 23 వికెట్లు తీశాడు.

## కెప్టెన్సీ నుంచి తప్పుకోనున్న కేఎల్ రాహుల్?



హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్‌తో కేఎల్ రాహుల్ భవిష్యత్తు అయోమయంలో పడింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి తర్వాత అతను జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకునే అవకాశాలు బలంగా ఉన్నాయి. భవిష్యత్తులో జరిగే మ్యాచ్‌ల్లో బ్యాట్స్‌మెన్ పాత్రలో మాత్రమే ఆడడం చూడొచ్చు. లక్నో ప్రస్తుతం %ఖూా% 2024 కోసం ప్లేఆఫ్ రేసులో ఉంది. జట్టుకు రెండు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ రెండు గెలిస్తే వరుసగా మూడో సీజన్‌లో ప్లేఆఫ్స్‌లో స్థానం పొందవచ్చు. కానీ జట్టు నెట్ రన్ రేట్ చాలా దారుణంగా ఉంది. ఒక్క ఓటమి ఎదురైనా.. ప్లే ఆఫ్ రేసులో వెనుకంజ వేయాల్సిందే. ఇదిలా ఉంటే, హైదరాబాద్‌పై ఓటమి తర్వాత జట్టు యజమాని సంజీవ్ గోయెంకా కోపంగా వ్యవహరించడం రాహుల్‌కు ఇబ్బంది కలిగించింది. %ఖూా% 2022 మెగా వేలానికి ముందు రాహుల్‌ను 17 కోట్ల రూపాయలకు లక్నో తీసుకుంది. కెప్టెన్సీని అప్పగించింది. అతని కెప్టెన్సీలో జట్టు వరుసగా రెండు ప్లేఆఫ్‌లు ఆడింది. అయితే ఇప్పుడు ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు అతడిని రిటైన్ చేసే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. మిగిలిన రెండు మ్యాచ్‌లకు ముందు రాహుల్ కెప్టెన్సీ నుంచి వైదొలిగి బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి సారిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కి జట్టుకు ఐదు రోజుల సమయం ఉంది. ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని రాహుల్ భావిస్తున్నట్లు అర్థమవుతోంది. దీనికి యాజమాన్యానికి ఎలాంటి అభ్యంతరం ఉండదు.

## టీమిండియాలో పునరాగమనం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఖలీల్ అహ్మద్


హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

టీమిండియాకు ఆడటం అనేది ప్రతి భారతీయ క్రికెటర్ కల. అయితే.. కొంతమంది క్రికెటర్లు విజయం సాధిస్తుండగా, మరికొంత మంది నిరాశ చెందుతున్నారు. టీమిండియాలో అడుగుపెట్టి వారి స్థానాన్ని నిలబెట్టుకోలేక మళ్లీ తిరిగి పునరాగమనం చేయడానికి చాలా కష్టపడుతున్నారు కొందరు క్రికెటర్లు. అలాంటి క్రికెటర్లలో ఖలీల్ అహ్మద్ ఒకరు. తాజాగా.. టీ20 ప్రపంచకప్-2024కి ఎంపికైన టీమిండియా రిజర్వ్ ఆటగాళ్లలో ఖలీల్ ఉన్నాడు. 2019 తర్వాత ఖలీల్ మళ్లీ టీమిండియాలోకి వచ్చాడు. ఈ లెఫ్టార్మ్ బౌలర్ ప్రస్తుతం ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. ఈ సీజన్ లో మంచి ప్రదర్శన ఇస్తున్నాడు. ఈ క్రమంలో.. అతని ప్రదర్శన చూసి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ అతనిపై విశ్వాసం ఉంచి టీ20 వరల్డ్ కప్ లో రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు.

ప్రపంచకప్ రిజర్వ్ ఆటగాళ్లలో చోటు దక్కించుకోవడంపై ఖలీల్ సంతోషం వ్యక్తం చేశాడు. తాను పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం లభించిదని ఆవేదన వ్యక్తం చేశాడు.గత ఏడాది ఐపీఎల్ తర్వాత కేవలం ఒక వారం మాత్రమే విరామం తీసుకున్నానని.. నిరంతరం క్రికెట్ ఆడానని ఖలీల్ చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు ప్రాక్టీస్ ఎంత ముఖ్యమో.. విశ్రాంతి కూడా అంతే అవసరం. కానీ ఖలీల్ ప్రాక్టీస్ కోసం, మ్యాచ్‌లు ఆడటం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడు. తన ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, 'గత %ఖూా% తర్వాత, నేను కేవలం ఒక వారం విరామం తీసుకున్నాను. నేను నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను. నేను అన్ని దేశవాళీ మ్యాచ్‌లు ఆడేలా చూసుకున్నాను.' అని తెలిపాడు. 'నాకు ఏమి జరిగినా అన్ని మ్యాచ్‌లు ఆడాలని నేను నిర్ణయించుకున్నాను. గత సంవత్సరం నేను మానసికంగా బాధపడ్డాను. అన్ని క్రికెట్ మ్యాచ్ లు ఆడాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నా జీవితం కేవలం క్రికెట్ మాత్రమే.' అని చెప్పుకొచ్చాడు. మరోవైపు.. ఐపీఎల్ ఆడటం వల్ల ఆత్మవిశ్వాసం వచ్చిందని ఖలీల్ చెప్పాడు. 'గత కొన్ని నెలలుగా గడిచిన మార్గంలో, ఏదో మంచి జరగబోతోందని నేను భావించాను. ఐపీఎల్ మ్యాచ్‌లు గడిచేకొద్దీ, నా ఆత్మవిశ్వాసం పెరుగుతూ వచ్చింది. నేను బాగా బౌలింగ్ చేస్తున్నానని గ్రహించాను. చివరికి నా పేరు వచ్చింది.' అన్నాడు. 'నేను టీవీలో ఇండియా ఆటను చూసినప్పుడల్లా, నేను ఈ స్థానంలో ఉంటే నేను ఏమి చేసేవాడిని అని ఆలోచించాను. అందుకోసం ప్రతి రోజు పోరాడేవాడిని.' అని పేర్కొన్నాడు.

# సంజీవ్ గోయెంకాపై షమీ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,మే10అక్షరం న్యూస్



కేఎల్ రాహుల్‌పై బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేసినందుకు సంజీవ్ గోయెంకాపై టీమిండియా స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ షమీ మండిపడ్డారు. లక్నో సూపర్ జెయింట్స్ ఓటమి తర్వాత ఆవేశానికి లోనైన జట్టు యజమాని సంజీవ్ గోయెంకా.. కెమెరా ముందే మాట్లాడటం సరైంది కాదనే అభిప్రాయం క్రికెట్ అభిమానుల్లో నెలకొంది. సోషల్ మీడియాలోనూ గోయెంకా తీరుపై విమర్శలు వచ్చాయి. ఈ క్రమంలో కేఎల్ రాహుల్‌కు షమీ మద్దతుగా నిలిచాడు. ఈ సందర్భంగా.. ఓ క్రీడా ఛానల్‌తో షమీ మాట్లాడుతూ.. మీరు ఓనర్. ఎంతో మర్యాదస్తులు. అదే సమయంలో ఆటగాళ్లకు గౌరవం ఇవ్వాలి. చాలామంది మిమ్మల్ని చూసి చాలా విషయాలు నేర్చుకుంటారు. ఇలాంటి వాటిని మైదానంలో కెమెరా ముందు కాకుండా.. డ్రెస్సింగ్ రూమ్ లేదా సమావేశాల్లో మాట్లాడి ఉంటే బాగుండేది. ఇది చాలా అవమానకరం. ఈ రకమైన ప్రవర్తన తగదు.. ఈ సందేశం చాలా తప్పుగా ఉంది. ఎందుకంటే అతడు ఒక కెప్టెన్. సాధారణ ప్లేయర్ కూడా కాదు. క్రికెట్ అంటేనే టీమ్ గేమ్. ప్రణాళికలు ఒక్కోసారి సక్సెస్ కావు. మ్యాచ్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. ప్రతి ఆటగాడికి గౌరవం ఇవ్వాలి. మాట్లాడేందుకు ఓ విధానం ఉంటుంది. ఇలా చేయడం వల్ల తప్పుడు సందేశం ఇచ్చినట్లు అవుతుంది" అని షమీ వ్యాఖ్యానించాడు. కాగా.. కీలక మ్యాచ్?లో సన్‌రైజర్స్ చేతిలో లక్నో సూపర్ జెయింట్స్ ఘోర పరాజయం పాలైన విషయం తెలిసిందే. ఉప్పల్‌లో బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో లక్నో.. నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్ల నష్టానికి 165 పరుగులు చేయగలిగింది. ఆ తర్వాత.. ఎస్ఆర్?హెచ్ బ్యాటర్లు విజృంభించడంతో 166 పరుగుల లక్ష్యాన్ని కేవలం 9.4 ఓవర్లలోనే వికెట్ కోల్పోకుండా ఫినిష్ చేసింది. ఫలితంగా లక్నో 10 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడింది. ఈ నేపథ్యంలో లక్నో యజమాని కెప్టెన్ కేఎల్ రాహుల్‌పై అందరి ముందే సీరియస్ అయిన వీడియో ఒకటి వైరల్ అయింది.

# టీ20 వరల్డ్ కప్‌లో కోహ్లీ ఇదే ఫామ్ కొనసాగించాలి

హైదరాబాద్,మే10అక్షరం న్యూస్



ఐపీఎల్ 2024లో భాగంగా.. నిన్న జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పంజాబ్ కింగ్స్ )పై 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. కాగా.. ఈ గెలుపుతో ఆర్సీబీ ప్లేఆఫ్ అవకాశాలు ఇంకా సజీవంగా ఉన్నాయి. మరోవైపు.. పంజాబ్ ప్లేఆఫ్‌కు చేరుకునే అవకాశాలు లేకుండాపోయాయి. ఇదిలా ఉంటే ఆర్సీబీ ప్లేఆఫ్‌కు చేరుకోవడం అంత సులభమైన విషయం కాదు.. ఎందుకంటే ఆ జట్టు తన రెండు మ్యాచ్‌లను ఎలాగైనా గెలవాలి.. ఇతర జట్ల ఫలితాలపై కూడా ఆధారపడవలసి ఉంటుంది. మరోవైపు.. పంజాబ్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్?లో విరాట్ కోహ్లీ 92 పరుగుల ఇన్నింగ్స్ ఆడి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. ఈ సీజన్?లో విరాట్ కోహ్లి అద్భుతమైన ఫామ్ లో ఉండి మంచిగా రాణిస్తున్నాడు. ఈ క్రమంలో జియో సినిమాలో అనిల్ కుంబ్లే మాట్లాడుతూ.. విరాట్ కోహ్లీ, బ్యాటింగ్ ఫామ్ పట్ల ప్రశంసలు కురిపించారు. విరామం తర్వాత కూడా అంతకు ముందున్న దూకుడునే కోహ్లీ కొనసాగిస్తున్నారని ప్రశంసించారు. విరాట్ తిరుగలేని ఫామ్?లో కనిపిస్తున్నారు.. అత్యుత్తమంగా ఆడుతున్నారని అన్నారు. అంతేకాకుండా.. ఐపీఎల్ 2024లో అత్యధిక పరుగుల జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారని.. టీ20 వరల్డ్ కప్?లో భారత్ తరుపున ఇదే ఫామ్?ను కొనసాగించాలని అనిల్ కుంబ్లే తెలిపారు. మరోవైపు.. ఆర్సీబీ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ రజత్ పాటిదార్‌ను కూడా అనిల్ కుంబ్లే ప్రశంసించారు. "రజత్ ఇప్పుడు అంతర్జాతీయ ఆటగాడు. విరాట్ కోహ్లీ ఒంటరి ప్రదర్శన చేస్తున్నందుకు మిడిల్ ఆర్డర్ బాగా ఆడటం ఆర్సీబీకి ఎంతో ముఖ్యమైనది. పవర్ ప్లేలో ఫాఫ్ డు ప్లెసిస్ ఇన్నింగ్స్ ప్రారంభంలో కొన్ని పరుగులు చేశాడు. మరోవైపు.. ఆర్సీబీకి మరొక బలమైన ఆటగాడు అవసరం. పాటిదార్ జట్టుకు కొన్ని మ్యాచ్?లలో బాగా రాణించాడు. ప్రత్యర్థి జట్టు బౌలర్లపై ఆధిపత్యం చెలాయిస్తూ ఆడడం గత మూడు నాలుగు మ్యాచ్?ల్లో చూశాం. విరాట్ కోహ్లీతో అతని భాగస్వామ్యం బాగుందని" అనిల్ కుంబ్లే అభిప్రాయపడ్డారు.

# టీ20 వరల్డ్ కప్‌కు ఎంపికైన ఆటగాళ్లకు చాలా అనుభవం ఉంది

హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

టీ20 ప్రపంచ కప్ 2024 కోసం కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. జూన్ 2 నుంచి వెస్టిండీస్, అమెరికా గడ్డపై మెగా టోర్నీ ప్రారంభం కానుంది. కాగా.. మెగా టోర్నీకి భారత జట్టును ప్రకటించగా, అనుభవజ్ఞులైన ఆటగాళ్లపై సెలక్టర్లు మరింత విశ్వాసాన్ని వ్యక్తం చేశారు కాగా.. కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రింకూ సింగ్ వంటి పేర్లు ప్రధాన జట్టులో చోటు దక్కించుకోలేకపోయారు. అయితే, అగార్కర్ నేతృత్వంలో సెలెక్టర్లు అత్యుత్తమ 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేశామని బీసీసీఐ సెక్రటరీ జై షా అభిప్రాయపడ్డారు. పీటీఐతో జై షా మాట్లాడుతూ.. "మాకు అనుభవం ఉన్న జట్టు ఉంది. ఇంతకంటే మెరుగైన జట్టును ఎంపిక చేయలేము. అత్యుత్తమ 15 మంది ఆటగాళ్లను ఎంపిక చేయడానికి ప్రయత్నించాము. మా జట్టులో 8 మరియు 9 నంబర్లలో బ్యాటింగ్ చేసే ఆటగాళ్లను ఎంపిక చేసాము. ప్రతి పరిస్థితిలోనూ ఆడగలరు." అని జై షా పేర్కొన్నాడు. అయితే.. జూన్ 5న ఐర్లాండ్‌తో జరిగే ప్రపంచకప్‌లో భారత జట్టు తన మొదటి మ్యాచ్ ఆడనుంది. ప్రపంచ కప్ 2024 కోసం భారత జట్టు.. వెస్టిండీస్, అమెరికాకు రెండు జట్లుగా బయలుదేరనుందని జై షా తెలిపారు. "జట్టు రెండు గ్రూపులుగా ప్రపంచ కప్‌కు బయలుదేరుతుంది, ప్లేఆఫ్‌లకు ముందు ఖాళీగా ఉండే ఆటగాళ్లు మే 24న వెళ్తారు. మిగిలిన ఆటగాళ్లు ఫైనల్ మ్యాచ్ తర్వాత వెస్టిండీస్‌కు వెళ్తారు." అని జై షా చెప్పారు. మరోవైపు.. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ను 2027లో ఇంగ్లండ్‌కు బదులుగా వేరే చోట నిర్వహించడంపై ఐసీసీతో మాట్లాడతానని జై షా తెలిపారు.

## కోహ్లీ షాకింగ్ రనౌట్‌తో బిత్తరబోయిన పంజాబ్

హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కింగ్ కోహ్లీ బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ మెరుస్తున్నాడు. గురువారం, మే 9, %ఖూా% 2024 58వ మ్యాచ్ పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ధర్మశాలలో జరిగింది. ఈ మ్యాచ్‌లో విరాట్ తొలుత 92 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడి జట్టును 241 పరుగుల భారీ స్కోరుకు చేర్చాడు. ఆ తర్వాత ఫీల్డింగ్‌లోనూ జట్టుకు సహకారం అందించాడు. పంజాబ్ తుఫాన్ బ్యాట్స్‌మెన్ శశాంక్ సింగ్‌ను రనౌట్ చేసి ఆర్‌సీబీ విజయంలో కీలకపాత్ర పోషించాడు. తన అద్భుతమైన ఆటతీరుతో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా గెలుచుకున్నాడు. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ 14వ ఓవర్లో ఈ ఉత్తేజకరమైన రనౌట్ ఘటన చోటుచేసుకుంది. లాకీ ఫెర్గూసన్ వేసిన నాల్గవ బంతికి, శామ్ కుర్రాన్ రెండు పరుగులు తీసే క్రమంలో బంతిని మిడ్ వికెట్ వైపు బంతిని కొట్టాడు. బౌండరీపై బంతి కోసం ఎదురుచూస్తున్న విరాట్ చిరుతపులి వేగంతో 30 గజాల సర్కిల్‌కు పరుగెత్తాడు. బంతిని అందుకుని నేరుగా నాన్ స్ట్రైకర్ ఎండ్‌కి గురిపెట్టాడు. బంతి నేరుగా వికెట్‌ను తాకింది. సకాలంలో క్రీజులోకి రాలేక శశాంక్ సింగ్ రనౌట్ అయ్యాడు. శశాంక్ సింగ్ 19 బంతుల్లో 4 ఫోర్లు, రెండు సిక్సర్లతో 37 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. ఈ రనౌట్ ఆటను మలుపు తిప్పింది. %=జదీ% విజయపథం మరింత సుగమమైంది. దీంతో కోహ్లి అద్భుత రనౌట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐపీఎల్ 2024లో విరాట్ కోహ్లీ 153.51 స్ట్రైక్ రేట్‌తో 12 మ్యాచ్‌ల్లో 634 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు అర్ధసెంచరీలు ఉన్నాయి. ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉన్నాడు. %=జదీ% 12 మ్యాచ్‌ల్లో 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉంది. బెంగళూరుకు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించాలంటే, ఈ రెండు మ్యాచ్‌లు తప్పనిసరిగా గెలవాలి. ఇతర జట్ల ఫలితాలు %=జదీ%కి అనుకూలంగా ఉండాలి.

# పగ..ప్రతీకారం..కృష్ణమ్మ మూవీ




హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. దీనికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం.. పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల చూపు ఈ సినిమాపై పడింది. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ.2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. అలా వాళ్లు పాడేరు నుంచి వైజాగ్‌కు గంజాయి తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది. బలమైన భావోద్వేగాలతో రా రస్టిక్ కోణంలో సాగుతుంది. అయితే ఈ అసలు కథలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లడానికి దర్శకుడు చాలా సమయమే తీసుకున్నాడు. ఒకరకంగా ప్రథమార్ధమంతా సాగతీత వ్యవహారమే. అడవిలో జరిగే ఓ హత్యతో సత్యదేవ్ పాత్రను పరిచయం చేస్తూ.. కథను ఆరంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత భద్ర, శివ, కోటిల గతాన్ని చూపిస్తూ నెమ్మదిగా సినిమాని ముందుకు నడిపించాడు దర్శకుడు. వీళ్ల ముగ్గురి స్నేహం, మీనాతో శివ ప్రేమలో పడటం.. మొదట్లో వీళ్ల మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు.. ఆఖరికి వాళ్లంతా ఓ కుటుంబంలా కలిసిపోవడం.. అంతా రొటీన్ వ్యవహారంలా సాగుతుంది. ఈ మధ్యలో హీరోకి ఓ చిన్న లవ్‌ట్రాక్ తగిలించే ప్రయత్నం చేశారు దర్శకుడు. కానీ, అదీ ఏమాత్రం మెప్పించదు. విరామానికి ముందు భద్ర తన మిత్రులతో కలిసి గంజాయి స్మగ్లింగ్‌కు సిద్ధమవడం.. దాన్ని తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోవడం.. అదే సమయంలో అనుకోకుండా ఓ హత్యాచారం కేసును తమపై వేసుకోవడంతో అసలు కథ మొదలవుతుంది. ఇక్కడి నుంచి ద్వితీయార్ధమంతా సీరియస్ టోన్‌లో సాగిపోతుంది. హత్యాచారానికి గురైన యువతి ఎవరన్నది తెలిశాక భద్ర, కోటి, శివ పోలీసులపై తిరగబడే సన్నివేశాలు ఆసక్తిరేకెత్తిస్తాయి. పోలీసులు వాళ్లని చిత్రహింసలకు గురి చేసి బలవంతంగా ఆ కేసును ఒప్పించే సీక్వెన్స్ 'జైభీమ్', 'విచారణ' చిత్రాల్ని గుర్తు చేస్తుంది. భద్ర, కోటి జైలు నుంచి బయటకు వచ్చాక చేసే వరుస హత్యలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ముగింపు ఊహలకు తగ్గట్లుగా ఉన్నా.. పతాక సన్నివేశాలు భావోద్వేగభరితంగా అనిపిస్తాయి.


# సుహాస్ కొత్త సినిమా..గొర్రె పురాణం

హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథా, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం. బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు. అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా




కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నీస్ సాధిస్తుందో చూడాలి.




# రవితేజ వారసుడు మాధవ్ హీరోగా..మిస్టర్ ఇడియట్

హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

మాస్ మహరాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్' ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. తాజాగా శుక్రవారం 'మిస్టర్ ఇడియట్' చిత్రం టీజర్ ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ టీజర్ ను చూస్తే.. ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీలో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. ఆమె డిజైన్ గీస్తే ది బెస్ట్ గా నిలవాల్సిందే. కాలేజ్ లో సత్య మెరిట్ ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్ లో కాలేజ్ లో అడుగు పెడతాడు హీరో (మాధవ్). సత్యను న గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్ ను హీరో గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. ÷ాధవ్ రవితేజ లా ఎనర్జిటిక్ గా కనిపించాడు. స్టైలిష్ లుక్స్ తో పాటు పర్ ఫార్మెన్స్ లోనూ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'మిస్టర్ ఇడియట్' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

# బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక



హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే సూర్యతో కచ్చితంగా కలిసి నటిస్తానని స్పష్టంచేశారు.

# తెలుగులో కన్నా మళయాలమే బెటర్

**సంయుక్త మీనన్**



హైదరాబాద్,మే10అక్షరం న్యూస్

తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్ ్గ÷న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.

## నేను కాంగ్రెస్ లో లేను...

హైదరాబాద్, మే 10అక్షరం న్యూస్ ఠాపురం ప్రచారానికి రావాలని పవన్ కల్యాణ్ ఎప్పుడూ కోరుకోలేదని.. తన కంఫర్ట్ కే వదిలేస్తాడని మెగాస్టార్ చిరంజీవి తెలిపారు. పిఠాపురంలో చిరంజీవి ప్రచారం చేస్తారనేది మీడియా సృష్టించినదేనని తాను ఎందుకు సమాధానం చెప్పాలన్నారు. ఢిల్లీలో పద్మ విభూషణ్ అందుకున్న తర్వాత హైదరాబాద్ తిరిగి వచ్చిన ఆయన మీడియాతో మాట్లా?రు. ఈ సందర్భంగా రాజకీయ అంశాలపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఉండాలనుకుంటున్నానని చెప్పారు. వ్యక్తిగతంగా తన మిత్రులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశానని.. పవన్ లాంటి నేతలకు ప్రజలు అండగా ఉండాలని అడగడానికే వీడియో విడుదల చేశానన్నారు. ఈ సమయంలో కొంత మంది ప్రతినిధులు మీరు కాంగ్రెస్ లో ఉన్నారా అని ప్రశ్నించారు. చిరంజీవి తాను కాంగ్రెస్ లో లేనని చేతులు ఊపుతూ వెళ్లిపోయారు. నిజానికి చిరంజీవి రాజ్యసభ సభ్యత్వం ముగిసిన తర్వాత రాజకీయాల జోలికి రాలేదు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల నుంచి విరమించుకున్నట్లుగా కూడా ప్రకటించారు. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం.. చిరంజీవి తమ పార్టీలో ఉన్నారని చెప్పుకుంటూ ఉంటారు. ఇటీవల పవన్ కల్యాణ్ జనసేన పార్టీకి రూ. ఐదు కోట్ల విరాళాన్ని చిరంజీవి ఇచ్చారు.

## కారు దిగి చేయి అందుకున్న నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా మే 10 అక్షరం న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ లో చేరికలు ఊపందుకుంటున్నాయి.మండలంలోని వెన్నంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చొప్పరి శ్రీనివాస్(మాజీ ఉపసర్పంచ్), తిరుపతి ( బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు), బుర్ర శంకర్, కలేవేన మల్లయ్య, నాగరాజ్, సదానందం,ఈర్ల సదానందం, వీరయ్య, స్వామి కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూర్ల రవి -రమాదేవి (వార్డు సభ్యులు), స్వరూప, రాజ్ కుమార్,సంపత్ వీళ్ళందరూ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని పార్లమెంటు ఎలక్షన్లో గడ్డం వంశీ గెలుపుకు కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ దేవాలయంలో హెూమం కలశపూజ



**పెద్దపల్లి టౌన్ మే 10 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం మండల మహెూత్సవ కార్యక్రమం నిర్వహించారు మండల మహెూత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద హెూమం, కలశపూజ నిర్వహించారు గండు రంగయ్య విజయ దంపతులు భూతగడ్డ సంపత్ స్వప్న దంపతులు దొడ్డుపల్లి జగదీష్ రజిత దంపతులు హెూమయజ్ఞ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వేద పండితులు కొండపాక శ్రీనివాస్ ఆచార్యులు ఆలయ కమిటీ సభ్యులు గండు రంగయ్య బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణ పరిధిలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద నూతనంగా నిర్మించిన శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవాలు నిర్వహించి నేటికి 41 రోజులు గడిచిన సందర్భంగా శుక్రవారం మండల మహెూత్సవం నిర్వహించడం జరిగిందన్నారు లోక కళ్యాణార్థం పట్టణానికి నైరుతి వైపున శ్రీ కట్ట మైసమ్మ తల్లి దేవాలయాన్ని నిర్మించినట్టు తెలిపారు భక్తులు నిత్యం విశేషంగా వస్తున్నారని తెలిపారు శ్రీ కట్ట మైసమ్మ తల్లికి ప్రతిరోజు దండం పెట్టుకుంటే ఎలాంటి దోషాలు ఉన్న తొలగిపోతాయని కోరిన కోరికలు నెరవేరి కొంగుబంగారం అవుతుందని అన్నారు శ్రీ కట్ట మైసమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో వేద పండితులు చిమిరాల శ్రీనివాసాచార్యులు ఆలయ అర్చకులు బులుసు నాగేశ్వర శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి

**- పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -10 అక్షరం న్యూస్:** ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలులేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని, స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వెలిచాల రాజేందర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలి

**- సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి**



**కరీంనగర్/సైదాపూర్,మే10(అక్షరం న్యూస్):** సిపిఐ పార్టీ బలపరిచిన కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు చేతి గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ పార్టీ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.మండల కేంద్రంలో సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల బాబు ఆద్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వేంకట్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే దేశం అల్లకల్లోలంగా మారుతుందని, ముఖ్యంగా సామాన్య ప్రజలు ఈ దేశంలో జీవించే హక్కులు కోల్పోతారని,దేశంలో ప్రజాస్వామ్యం కూని అవుతుందని భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అందుకని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ,ఇండియా కూటమిని గెలిస్తేనే దేశంలో సామాన్య ప్రజలకు న్యాయం చేకురుతుందని,కరీంనగర్ పార్లమెంట్ లో సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేలిశాల రాజేందర్ రావును అత్యధిక మెజార్టీతో పార్లమెంట్ కు పంపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వేంకటస్వామి,బోయిని అశోక్ కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్,మిట్టపల్లి కిష్టయ్య, వేముల రమేష్ సిపిఐ సినియర్ నాయకులు కంది రవీందర్ రెడ్డి,శ్రీనివాస్,సదానందం ,సమ్మయ్య,రవి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా బసవేశ్వరుడి 890 జయంతి



**శేరిలింగంపల్లి మే10 అక్షరం ప్రతినిధి:** వేడుకలు లింగ వివక్షత, కులతత్వం 1200 వ శతాబ్దాలలో పోరాడిన గొప్ప వ్యక్తి మహాత్మా బసవేశ్వరుడు అని శేరిలింగంపల్లి వీరశైవ లింగాయత్ సభ్యుడు, తెలంగాణ హాకీ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. మహాత్మా బసవేశ్వరుడి 890 జయంతి కార్యక్రమం ను కొండ విజయ్ ఆద్వర్యంలో చందానగర్ హుడాకాలనీ లో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా కొండ విజయ్ మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని సూచించారు. స్వర్గం ఏక్కడో లేదని మానవుడు తాను చేసే పనిలో ఉంటుందని సమాజం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు మహిళలకు చీరలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సభ్యులు రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఆద్యక్షుడు శివశంకర్, మల్లిఖార్డున శర్మ, శివకుమార్, రవి అప్ప, ఉమేశ్ , మల్లి ఖార్జున్ , మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ వేముల రమేశ్‌కి ఘన స్వాగతం



**కరీంనగర్/సైదాపూర్,మే10(అక్షరం న్యూస్):** మండలానికి చెందిన టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ వేముల రమేశ్ కు కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు.శుక్రవారం దుద్దెనపల్లి గ్రామానికి చెందిన వేముల రమేష్ కు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు,సీనియర్ న్యాయవాది,ఉద్యమకారుడు,దుద్దెనపల్లి గ్రామానికి చెందిన వేముల రమేష్ టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ గా ఎన్నికైన తరువాత వి.సైదాపూర్ కి మొదటిసారి మండల కేంద్రానికి రావడంతో గ్రామంలో మండల కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.వేముల రమేష్ హనుమకొండ,వరంగల్ జిల్లాల కోర్టులలో న్యాయవాదిగా కొనసాగుతున్నారు.తమపై నమ్మకంతో ఈ పదవుల్లో నియమించిన టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్,కి సీఎం రేవంత్ రెడ్డి,స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర రవాణ శాఖ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి,ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ కి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి గుండారపు శ్రీనివాస్ కి,దుద్దెనపల్లి ఎంపీటీసీ చాడ కొండల్ రెడ్డికి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్యకి,సైదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి యాదగిరికి,కాంగ్రెస్ పార్టీ దుద్దెనపల్లి గ్రామ శాఖ వెంకటేశంకి,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,వివిధ గ్రామాల యూత్ అధ్యక్షులు,యూత్ నాయకులు,హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్ , మాచర్ల వెంకటేష్,సోషల్ మీడియా మండల ఇంచార్జి తాళ్లపెల్లి అజయ్,బోనగిరి సందీప్ కుమార్,వేముల సాయి కుమార్,బోనగిరి అనిల్,బండారి శరత్ కుమార్,జవాజి అభిషేక్,ముజ్జిగ రామకృష్ణ, మేదరి శ్రీ రాఘన్,సుంకరి శ్రవణ్,కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నినాదాలతో సైదాపూర్ లో పలువురు నాయకులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి,సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి లు రమేశ్ కి అభినందనలు తెలిపారు.

# మతతత్వ బిజెపి రాజకీయాలకు బుద్ధి చెప్పాలి

**-- సిపిఐ డిమాండ్**



**మహబూబాబాద్/కేసముద్రం/మే10/అక్షరం న్యూస్:** బిజెపి మతతత్వ రాజకీయాలకు బుద్ధి చెప్పాలని సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్,మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని మహమూద్ పట్నం మూల స్తంభం,తౌర్య తండాలలో సిపిఐ బలపరిచిన మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చొప్పరి శేఖర్,మంద భాస్కర్ మాట్లాడుతూ..దేశంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి సర్కార్ 10 సంవత్సరాల పాలనలో మతాల పేరుతో,కులాల పేరుతో ఘర్షణలు సృష్టించి దాడులకు పాల్పడింది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.ప్రజా సంపద,జాతీయ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా అప్పగించింది తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు.లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు,కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చేలా బిజెపి ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరించిందన్నారు.సంస్కరణల పేరుతో కార్మికులు సాధించుకున్న చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా మారుస్తుందన్నారు.రాష్ట్ర పునర్ విభజన చట్టంలో పొందుపరిచిన హామీలైన బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ,కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ,ములుగులో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని పొందు పరిచినప్పటికీ వాటిని అమలు చేయకుండా బిజెపి నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.విభజన హామీల కోసం బిఆర్ఎస్ పార్లమెంటులో పోరాడలేదని ఆగ్రహం చేశారు.రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లను బిజెపి ప్రభుత్వం రద్దు చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు.దేశంలో మతతత్వ రాజకీయాలకు చోటు లేదన్నారు.దేశ రక్షణ కోసం,ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ పరిరక్షణ కోసం,కార్మిక చట్టాల అమలు కోసం సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్,ఎస్కే ఇమామ్,చక్రు,సోమల తదితరులు పాల్గొన్నారు...

# ఎన్టిపిసి తాండ పవర్ ప్లాంట్‌లో 20% టోరిఫైడ్ బయోమాస్ కో ఫైరింగ్ ప్రారంభం



**జ్యోతి నగర్ మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి తాండా పవర్ ప్లాంట్‌లో 20 శాతం టోర్రిఫైడ్ బయోమాస్ కో-ఫైరింగ్‌ను విజయవంతంగా సాధించింది. రామగుండంలో కూడా బయోమా స్ మిల్లెట్ లాంటి ఏర్పాటు చేయడానికి ఏర్పాటు జరుగుతున్నాయి. ఎన్టీపీసీ ఉత్తరప్రదేశ్‌లోని తాండా (థర్మల్ ప్లాంట్) వద్ద ఉన్న యూనిట్-4లో 20 శాతం టోర్రిఫైడ్ బయోమాస్‌ను విజయవంతంగా కో-ఫైరింగ్‌ని ప్రదర్శించడం ద్వారా కొత్త మైలురాయిని సాధించింది.

ఉత్తరప్రదేశ్‌లోని తాండా థర్మల్ ప్లాంట్‌లో 20 శాతం టోర్రిఫైడ్ బయోమాస్ కో - ఫైరింగ్‌ను సాధించినట్లు ఎన్టిపిసి ప్రభుత్వ యాజమాన్యంలోని పవర్ దిగ్గజం తెలిపింది.

దాద్రీలో బొగ్గుతో 7-10 శాతం నాన్-టోర్ఫైడ్ బయోమాస్‌ని కో-ఫైరింగ్ ఏర్పాటు చేసినట్లు కంపెనీ ప్రకటన తెలిపింది. అయినప్పటికీ, పెద్ద మార్పులు లేకుండా బయోమాస్ కో-ఫైరింగ్ యొక్క అధిక శాతం సాధించడానికి, టోర్రిఫైడ్ బయోమాస్‌ను ఉపయోగించే అవకాశాన్ని తమ ఇంజనీరింగ్ యొక్క ఎనర్జీ ట్రాన్సిషన్ మరియు పాలసీ రీసెర్చ్ విభాగం అన్వేషించిందని పేర్కొంది .

ఈ చొరవ, భారతీయ విద్యుత్ రంగంలో మొట్టమొదటిసారిగా, ఇప్పటికే ఉన్న బొగ్గు ఆధారిత ప్లాంట్లకు డీకార్బనైజ్ చేయడానికి మరియు నికర-సున్నా ఉద్గార లక్ష్యాల దిశగా ముందుకు సాగడానికి ఎన్టిపిసి నిబద్ధతను ప్రదర్శిస్తుంది .

ఆక్సిజన్ లేనప్పుడు బయోమాస్‌ను వేడి చేయడం ద్వారా ఉత్పత్తి చేయబడిన టోర్రెఫైడ్ బయోమాస్, బొగ్గుతో సమానమైన లక్షణాలను ప్రదర్శిస్తుంది, ఇది ముఖ్యమైన సిస్టమ్ మార్పులు లేకుండా అధిక కో-ఫైరింగ్ శాతాలకు అనుకూలంగా ఉంటుంది.

స్థూల క్యాలరిఫిక్ విలువ మరియు టోర్రిఫైడ్ బయోమాస్ గుళికల ధర ప్రస్తుతం దిగుమతి చేసుకున్న బొగ్గుకు సమానం. డీకార్బనైజేషన్ వైపు ఎన్టీపీసీ యొక్క ప్రయత్నంలో ఇప్పటికే ఉన్న మరియు కొత్త బొగ్గు పవర్ ప్లాంట్‌లలో బయోమాస్ కో-ఫైరింగ్‌ను అన్వేషించడం కూడా ఉందని కంపెనీ తెలిపింది.

బయోమాస్ కో-ఫైరింగ్‌లో ప్రతి శాతం కార్బన్ ఉద్గారాలను దాదాపు అదే శాతం తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. అదనంగా, బయోమాస్ కో-ఫైరింగ్ కూడా రైతులు నేరుగా పొలాల్లోని పొట్టును కాల్చడం వల్ల ఏర్పడే వాయు కాలుష్యాన్ని తగ్గిస్తుంది.

న్యూఢిల్లీ తాండా పవర్ ప్లాంట్ టోర్రిఫైడ్ బయోమాస్ ఎన్టిపిసి ఇంజనీరింగ్ యొక్క శక్తి పరివర్తన మరియు విధాన పరిశోధన విభాగం.

# రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలి



**- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి**

**- రైతులు సొంతంగా ట్రాక్టర్లు ఏర్పాటు చేసుకుంటే ఉపాధి హామీ పథకం క్రింద చెరువు మట్టి అందజేస్తాం**

**పెద్దపల్లి, ప్రతినిధి మే - 10 అక్షరం న్యూస్:** జిల్లాలోని రైతులు చెరువు మట్టిని తమ పొలాల్లో వేసుకోవాలని, దీనివల్ల చాలా లాభాలు ఉంటాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా ఎండాకాలంలో నీరు ఎండిపోయినప్పుడు చెరువుల నుంచి మట్టిని తీసి ఆ మట్టిని పొలాల్లో వేసుకోవాలని, ఆ మట్టిని పొలాల్లో వేసుకోవడం వలన చెరువులలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, సారవంతమైన మట్టిని పొలాల్లో వేయడం ద్వారా ఆ పొలాలు సారవంతమవుతాయని, చెరువు మట్టిలో ఎక్కువగా ఉండే ఆల్గే వల్ల నత్రజని ఎక్కువగా అందుతుందని, పంట దిగుబడి పెరుగుతుందని అన్నారు. చెరువు మట్టి లోతు బట్టి అందులోని పోషకాలు ఆధారపడి ఉంటాయని, ప్రతి రెండు, మూడు సంవత్సరాలకు పొలంలో మట్టిని నింపుకోవడం ద్వారా వర్షాల వల్ల నీటి కోతకు గురైన భూములకు చికిత్స జరుగుతుందని , చెరువు మట్టి వేయడం, పచ్చి రొట్ట పెంచడం, పశువుల పేడ ఉపయోగించడం వంటివి చేయడం వల్ల భూమి గుల్లబారి పోషకాలు పెరుగుతాయని మురుగు నీటిపారుదల పెరగడమే కాకుండాఎరువుల అవసరమూ చాలా వరకు తగ్గుతుందని అన్నారు. చెరువు మట్టిని పొలాల్లో ఉపయోగించడం ద్వారా కరువు, వర్షాభావ పరిస్థితులను కూడా ఎదుర్కొనే శక్తిని నేలకు అందిస్తుందని, దిగుబడి కూడా ప్రతి పంట లోనూ ఎకరానికి 20 నుండి 30 శాతం పెరుగుతుందని అన్నారు. రైతులు తమ పొలాల్లో చెరువు మట్టి వేసుకోవాలనుకుంటే సొంత ట్రాక్టర్ ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం ద్వారా చెరువులోని మట్టి పూడిక తీసి ట్రాక్టర్లలో లోడ్ చేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## కన్నుల పండుగగా పరశురాముడు జయంతి వేడుక..





**జ్యోతి నగర్ మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండం కార్పొరేషన్ పరశురాం నగర్ లోని పరశురాముడి జయంతి సందర్భంగా పరశురాముడు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు చేశారు. శుక్రవారం రోజున పరశురాం నగర్ సెంటర్లోని విగ్రహం వద్ద గణపతి హోమము మహిళల బోనాల ఊరేగింపు అన్నదానం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికిఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఠాకూర్ అతిథిగా హాజరై పూజలు పాల్గొన్నారు బిజెపి రామగుండం ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు అనంతరం పరశురాం నగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో రమణబాబు, రవి, మీస రవీందర్, బండ రాము జగన్ శ్రీకాంత్ సుంకు వెంకటేశ్వర్లు రాయ నర్సు తో పాటు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణయ్యపై దాడిని ఖండిస్తూ నిరసన..



**శేరిలింగంపల్లి మే10 అక్షరం ప్రతినిధి:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పై రాయి దాడి జరిగింది. దీనికి శేర్లింగంపల్లి రైల్వే బ్రిడ్జి చౌరస్తాలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం దగ్గర బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్ ఐక్యవేదిక సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా బీసీల కోసం పోరాడుతున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, మన బీసీ ముద్దుబిడ్డ అయినా ఆర్ కృష్ణన్న పై రాయి దాడిని పిరికిపంద చర్య అన్నారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. బీసీలను చిన్నచూపు చూస్తూ బీసీలపై దాడులు చేయాలనుకునే వారికి బీసీలంతా ఐక్యమై పోరాటం చేస్తామని తగిన గుణపాఠం నేర్పుతామని హెచ్చరించారు. ఈ దాడికి నిరసనగా రాష్ట్రంలో జిల్లాలలో మండలాలలో గ్రామాలలో వాడవాడలో బిసి నాయకులు యువకులు మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలపాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ అన్నారు. నిరసన కార్యక్రమంలో బిసి ఐక్య వేదిక తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ సీనియర్ జర్నలిస్ట్, శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందేలా సత్యనారాయణ యాదవ్, రాష్ట్ర బీసీ నాయకులు యాదయ్య, ఉమా శంకర్, తిరుపతయ్య సాగర్, రాజేష్, వెంకటేష్, దశరథ్, పాండు, రాము, మల్లేష్, రవి, సునీల్, రమేష్ బీసీ నాయకులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు.

## బీబీ పాటిల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..

**- శివయ్య పల్లి మాజీ ఉప సర్పంచ్ అంజయ్య తో పాటు పలువురు యువకులు బిజెపిలో చేరిక.. .**



**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట్, మే10(అక్షరం న్యూస్):** జహీరాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పెద్దశంకరపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు... శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని శివయ్య పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ కుక్కల అంజయ్య తో పాటు పలువు యువకులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందని. అన్నారు.. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీకి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బీబీ పాటిల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు మాజీ సర్పంచులు సూర్య ప్రకాష్ అశోక్ వడితి సుభాష్. దామోదర్ ఉప్పరి సాయిలు.. శ్రావణ్ కుమార్ శ్రీహరి.. కృష్ణ.. బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్



**జ్యోతి నగర్ మే 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలు - 2024 సందర్భంగా మే 13న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు లిపెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు 144 సెక్షన్ విధిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లోని 22-ధర్మపురి నియోజకవర్గం (పాక్షిక స్థాయిలోని), 23-రామగుండము, 25-పెద్దపల్లి నియోజకవర్గంలలో శనివారం సాయంత్రం 6:00 గంటల నుండి మే 13 సోమవారం సాయంత్రం 6:00లి గంటల వరకు మరియు లి24-మంథని నియోజకవర్గం, 03-చెన్నూరు, 02-బెల్లంపల్లి, 04-మంచిర్యాల నియోజకవర్గలలో తేది: మే 11 శనివారం సాయంత్రం 4:00 గంటల నుండి తేదీ మే 13 సోమవారం సాయంత్రం 4:00 గంటల వరకు, 144 సెక్షన్ అమలులి చేస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) ఉత్తర్వులు జారీ చేశారు.

1.రామగుండం పోలీస్ కమీషనరరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు.

2.రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు.

3.మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు.

4.విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు.

5. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, మరియు ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.

# ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే దేశానికి మనుగడ










**- ముస్లింలకు రిజర్వేషన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు దాన్ని మార్చే హక్కు బిజెపి కి లేదు ఎమ్మెల్యే : కూనంనేని**

**- బీఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే ,**

**- బీఆర్ఎస్ కారు షెడ్డుకు చేరుకుంది కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి : రఘురాం రెడ్డి**

**- ముస్లిం మజ్లీసే ముషావిరత్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం**

**- ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి**

**- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి**

**- మే13 న సెలవు దినంగా కాకుండా ఓటు వేసే దినంగా భావించి ఓటు వేసి బాధ్యతను నెరవేర్చాలి : ముస్లిం నేతలు**

**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవి పల్లి / మే.10 /అక్షరం న్యూస్:** ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే దేశ మనుగడ అని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. కొత్తగూడెం పట్టణ లక్ష్మీదేవి పల్లిలోని మధువన్ ఫంక్షన్ హాల్ నందు ముస్లిం మజ్లీసే ముషావిరత్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి , సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె.సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారత దేశం సెక్యులర్ దేశం ఇది అందరి దేశమని , భారత దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ముస్లిం ల పాత్ర అమోఘమని , దేశాన్ని నాశనం చేసేందుకు బిజెపి కుట్రలు చేస్తోందని, మోదీ చేసిన వాగ్దానాల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని ,కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి బ్లూ ప్రింట్ రెడీ చేశామని , మొన్న ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ముఖ్యమంత్రి కి వినతి పత్రం అందించామని , ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని ,ఈ సారి పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపిస్తే జిల్లా అభివృద్ధిని ఉరుకులు పెట్టిస్తామని అన్నారు.

**బీజేపీకి బి టీం బీఆర్ఎస్: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డి**

ముస్లిం ల ఐక్యవేధిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి ప్రణాళికలు రూపొందిస్తానని , మన జిల్లా కు గొంతుకనై పార్లమెంట్ లో నా గళం విప్పుతానని , పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలని , బీఆర్ఎస్ కు బీజేపీ బి టీం అని , బీఆర్ఎస్ కారు షెడ్డుకు చేరిందని ,మొన్న ఖమ్మం సభలో కేసీఆర్ మాట్లాడుతూ నామ ను గెలిపిస్తే కేంద్రంలో మంత్రి పదవి లభిస్తుంది అనడం వెనక బీజేపీ తో ఉన్న తెర వెనుక సంభందం బయట పడిందని , అందుకే మోడీ నిరంకుశ పాలన కు చరమగీతం పాడేందుకు మే.13న హస్తం గుర్తుపై ఓటు వేసి తనకు భారీ మెజార్టీ అందించాలని ఓటు అభ్యర్థించారు.

**అచ్చేదిన్ ఆధాని ,అంబానికి ,మొహుల్ చౌక్సి కి మాత్రమే..**

ముస్లిం మజ్లీసే ముషావిరత్ కమిటీ కొత్తగూడెం ముస్లిం నేతలు మాట్లాడుతూ మోడీ దేశ సంపదను కొందరి చేతుల్లో పెట్టి ,దేశ సంపదను దారా దత్తం చేశాడని ,అచ్చేదిన్ అన్న మోడీ ఆధాని ,అంబానికి ,మొహుల్ చౌక్సి కి మాత్రమే అచ్చేదిన్ వచ్చేలా చేసి ,దేశ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసారని , ఓటు హక్కుకు దేశ గతి ని మార్చే భలం ఉందని ,ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించి సెక్యులర్ పార్టీలకు పట్టం కట్టాలని ,ముస్లిం ల ఓటు చిలకుండా కాంగ్రెస్ పార్టీకి పడేలా ముస్లింలు బాధ్యతగా ప్రచారం చేయాలని , పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

అనంతరం జమతే ఇస్లామి హింద్ మరియు స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పలు అభ్యర్థి కార్యక్రమాలపై రూపొందించిన మ్యానిఫెస్టో ను ఎమ్మెల్యే కూనంనేని కి మరియు పార్లమెంట్ అభ్యర్థి రఘురాం రెడ్డికి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నయిమ్ ఖురేషి , నాగ సీతా రాములు ,కోనేరు చిన్ని ,డాక్టర్ శంకర్ నాయక్ , ఆళ్ల మురళి ,నాగేంద్ర త్రివేది ,తూము చౌదరి స్థానిక కౌన్సిలర్లు జయంతి మసూద్ , సాహెరా బేగం ,యూసుఫ్ మరియు పాల్వంచ ,కొత్తగూడెం కు చెందిన ముస్లిం సంఘాల నాయకులు , మేధావులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర నాయకులు నర్సయ్యకు కన్నీటి వీడ్కోలు

**- ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని**

**- బందెలకు కన్నీటి వీడ్కోలు పలికిన సిపిఐ శ్రేణులు**





**భద్రాద్రి జిల్లా చుంచుపల్లి మే.10 అక్షరం న్యూస్:** సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్య (64) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారు హైద్రాబాదులోని ఓ ప్రైవేటీ ఆస్పత్రిలో మృతి చెందారు. మృతదేహాన్ని అయన స్వగృహం చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ ఏరియాకు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె .సాబీర్ పాషా, సిపిఐ, అనుబంధ ప్రజా సంఘాల నాయకులు బందెల మృతదేహంపై పార్టీ జెండాను, పూలమాలను ఉంచి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతంలో పార్టీ విస్తరణకు ఏనలేని కృషిచేశారని, సింగరేణి వర్కర్స్ యూనియన్ నాయకుడిగా, ప్రజా నాయకుడిగా, దళిత సంఘం నాయకుడిగా భాద్యతలు నిర్వహిస్తూ సేవకే అంకితమయ్యాడని అన్నారు. ప్రజా, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించి సమస్యల పరిస్కారంకోసం తనవంతు కురి చేశాడని అన్నారు. నాలుగు దాశాబ్దాలపాటు ఉద్యమ సహచరుడిగా కొనసాగిన నర్సయ్య మృతి బాధాకరమన్నారు. అయన లేనిలోటు తీర్చలేనిదని, అమరుడి ఆశయాల సాధనకు కమ్యూనిస్ట్ కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు. నర్సయ్య మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు బందెలకు కన్నీటి వీడ్కోలు పలికారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, మున్నా లక్ష్మీకుమారి, రంగయ్య, సలీం, నరాటి ప్రసాద్, పుల్లారెడ్డి, సారయ్య, బ్రహ్మం, వాసిరెడ్డి మురళి, దమ్మాలపాటి శేషయ్య, గనిగళ్ల వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, కంచర్ల జమలయ్య, పూర్ణచందర్ రావు, సాయిబాబు, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, గెడ్డాడు నగేష్, భూక్యా దస్రు, జక్కుల రాములు, కుమారి హన్మంతరావు తదితరులు వున్నారు.

**బందెల పాడే మోసిన కూనంనేని, సాబీర్ పాషా , నివాళులర్పించిన రఘురాం రెడ్డి**

రుద్రంపూర్లోని బందెల నర్సయ్య స్వగృహం నుంచి జరిగిన అంతిమ యాత్రలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాలు నర్సయ్య పాడెను మోసి ఉద్యమ సహచరుడికి వీడ్కోలు పలికారు. అంతకుముందు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కోనేరు చిన్ని, శంకర్ నాయక్, ఐఎన్టీయుసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, కాల్వ నాగభూషణం, మాజీ ఎంపిపి సలిగంటి శ్రీనివాస్, జి.వీరాస్వామి, రాజేశ్వరరావు , గోపి కుమార్ ,సకినాల సమ్మయ్య, మోహన్ రెడ్డి, కుమార్, సంజీవ్, అనుకు రాజ్ ,రమేష్, సిపిఎం, కాంగ్రెస్, టిజెఎస్, ఐఎన్టీయూసీ, ఏఐటీయూసీ, సీఐటీయు సంఘాల నాయకులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# మైనారిటీలను ఓట్లను అభ్యర్థించిన పార్లమెంట్ ఇన్‌చార్జ్ జమాల్ షరీఫ్

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),మే 10:** భువనగిరి పట్టణం లో శుక్రవారం నమాజ్ అనంతరం మసీదుల మస్జీద్ ఉస్మానియా, ఇస్లాం పూరా , మస్జీద్ తహారా పహాది నగర్ , మస్జీద్ ఇమామియా షియం , వద్ద భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ పార్లమెంట్ ఇంచార్జ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో మసీదులకు వెళ్లి మైనారిటీ లను కలిసి ఓట్లను అభ్యర్థించారు . ఈ సందర్భంగా జమాల్ షరీఫ్ మాట్లాడుతూ బీజేపీ అధికారం లో కి వస్తే మైనారిటీ ల రిజర్వేషన్ లు తొలగిస్తామని చెబుతుందని సీఏఏ,ఎన్ ఆర్ సి అమలు చేయడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రం లో ముస్లిం మైనారిటీ లకు 4%రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని అన్నారు.

అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 6గ్యారంటీ లు అమలు అవుతున్నాయని కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లో కి రాగానే రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అవుతారని కేంద్ర పధకాలు కూడా ప్రజలకు అందాలంటే మత తత్వ పార్టీ బీజేపీ బి ఆర్ ఎస్ ను ఓడించి భారీ మెజారిటీ తో చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్, కూర వెంకటేష్, బోనగిరి అసెంబ్లీ కో ఆర్డినేటర్ శిరీష్ రెడ్డి, అవేస్ చిస్తీ, ఎండీ ఆబెద్ అలీ,ఎండీ రాఫెల్ మెటీన్ , ఎండీ తిప్పు , ఎండీ షబ్బీర్ , ఇస్తియాక్ అహ్మద్, ఎండీ వాహెద్, లాయిక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609